

నేటి దినపత్రిక
# సూర్య
www.suryaa.com
19వ వసంతంలోకి ...
ఏలూరు జిల్లా పశ్చిమ గోదావరి జిల్లా
మంగళవారం,9 డిసెంబర్ 2025
8 పేజీలు


## పవిత్ర తిరుమలలో మాఫియా రాజ్యం నడిపిన జగన్

**- మంత్రి డాక్టర్ నిమ్మల రామానాయుడు ధ్వజం**



**పాలకొల్లు,మేజర్‌న్యూస్:** పవిత్ర తిరుమలలో మాఫియా రాజ్యంను నడిపిన వ్యక్తి జగన్ అని రాష్ట్ర జలవనరుల శాఖ మంత్రి డాక్టర్ నిమ్మల రామానాయుడు అన్నారు. పశ్చిమగోదావరి జిల్లా పాలకొల్లులో మీడియాతో మాట్లాడుతూ పరకామణి లో చోరీని చిన్నదొంగతనమని జగన్ మాట్లాడటం భక్తుల నమ్మకాన్ని అవమానించడమేనన్నారు. పరకా మణిలో 75 వేలు చిన్నపాటి ఛోరీకే శిక్ష వేస్తారా అని జగన్ ప్రశ్నిస్తున్నాడని దేవుడు హుండీ సొమ్ము చిన్నదవుతుందా అని మంత్రి ప్రశ్నించారు.పరకా మణిలో చిన్నచోరీ అనడం గజదొంగ, ఇంకో దొంగను సపోర్టు చేసినట్టుగా ఉందన్నారు.దేవుడు హుండీ దొంగతనాన్ని కూడా జగన్ సమర్థించడం సిగ్గుచేటన్నారు.16చార్జిషీట్లో ఏ1గా ఉన్న వ్యక్తి, రాష్ట్రంలో స్వేచ్ఛగా తిరుగుతుంటే 75 వేలు చోరీ చిన్నదిగా కనిపిస్తుంది కాబోలన్నారు.జగన్‌కు ప్రజలన్నా,దేవుడు అన్నా భయం లేదన్నారు.దొంగ చేతికి అధికారం ఇస్తే ఏమవుతుందో జగన్ పాలనే నిదర్శనమన్నారు.

- తరువాయి 2లో..

## అత్యాచార నిందితుల అరెస్టు

**- కోర్టు వరకు నడిపించుకు తీసుకెళ్లిన పోలీసులు**



**ఏలూరు,మేజర్‌న్యూస్ :** టూ టౌన్ పోలీసులు వినూత్న ప్రక్రియకు శ్రీకరం చుట్టారు. అత్యాచార నేరానికి పాల్పడిన ఏలూరు లక్ష్మీవారపు పేటకు చెందిన సస్పెక్ట్ షీటర్ పులిగడ్డ జగదీష్ బాబు అలియాస్ జగదీష్, కొత్తపేటకు చెందిన 2వ ముద్దాయి లావేటి భవాని కుమార్,కొత్తపేటకు చెందిన అక్కెటి ధనుష్ అనే ముగ్గురు నిందితులను అరెస్ట్ చేశారు. వీరిని ఏలూరు టూ టౌన్ పోలీస్ స్టేషన్ నుండి కోర్టు వరకు నడిపించుకుంటూ తీసుకువెళ్లారు. నేరస్తుల్లో భయం కలిగించడానికి మరినేరాలు చేయకుండా ఉండేందుకు ఇటువంటి చర్యలు తీసుకున్నారు.ఈ దృశ్యాన్ని నగర ప్రజలు తిలకించారు. నిందుతులను కఠినంగా శిక్షించాలనే భావన వ్యక్తం చేశారు.కాగా పోలీసులు నిందుతులకు చట్టం పట్ల భయాన్ని పెంచేందుకు, బహిరంగంగా నడిపించుకుంటూ న్యాయస్థానం ఎదుట హాజరుపరిచారు. నిందితులు పులిగడ్డ జగదీష్‌బాబు,లావేటి భవానీ కుమార్ ఏలూరు 2టౌన్ పోలీస్‌స్టేషన్‌పరిధిలో ఉన్న యువతిపై ఇటీవల దాడిచేసి, అత్యాచారానికి పాల్పడిన కేసులో వీరిని సోమవారం అరెస్ట్ చేశారు.బాధితులకు న్యాయంపై విశ్వాసాన్ని పెంచడానికి, అలాగే సమాజంలో చట్టం పట్ల భయాన్ని కలిగించడానికి

- తరువాయి 2లో..

## పన్ను చెల్లించని క్రిఫ్టో కరెన్సీ సంస్థలపై చర్యలు

**- ఎంపీ పుట్టా మహేష్ ప్రశ్నకు కేంద్ర మంత్రి పంకజ్ చౌదరి జవాబు**



**ఢిల్లీ/ఏలూరు,మేజర్‌న్యూస్:** ఆదాయపు పన్ను చట్టం కింద నిబంధనలను పాటించని ఆఫ్ షోర్ క్రిఫ్టో కరెన్సీఎక్స్ఛేంజిలపై చర్యలు తీసుకుంటున్నా మని కేంద్రఆర్థికశాఖ సహాయ మంత్రి పంకజ్ చౌదరి తెలియజేశారు.ఈమేరకు ఎంపీ పుట్టా మహేష్ కుమార్ అడిగిన ప్రశ్నకు లోక్‌సభలో కేంద్ర మంత్రి సమాధానం ఇచ్చారు. మనీ లాండరింగ్ కార్యకలాపాలు, ఉగ్రవాదానికి నిధులు సమకూర్చే సంస్థల నియంత్రణకు ఫైనాన్షియల్ ఇంటెలిజెన్స్ యూనిట్ నేతృత్వంలో వర్చువల్ అసెట్స్ సర్వీస్ ప్రొవైడర్లను రిజిస్ట్రేషన్ చేస్తున్నట్లు మంత్రి తెలిపారు.ఆదాయపన్నుచట్టం 1961సెక్షన్ 133ఎ కింద3 క్రిఫ్టో ఎక్ఛేంజిలపై దాడులు చేయగా, నిబంధనలు పాటించని 39.8కోట్లవిలువైనలావాదేవీలు, 125.79 కోట్ల విలువైన లెక్కల్లో చూపనిఆదాయం బయటపడ్డాయని మంత్రి సమాధానం ఇచ్చారు. ఆదాయపన్ను చట్టంలోని సెక్షన్ 133ఎ కింద గత మూడేళ్లలో అనేక క్రిఫ్టో ఎక్ఛేంజి సంస్థలపై సర్వే చేపట్టగా వర్చువల్ డిజిటల్ ఆస్తులకు చెందిన లెక్కల్లోచూపని 888.82కోట్ల ఆదాయం బయట పడిందని వెల్లడించారు. క్రిఫ్టో సంస్థల నుంచి వసూలు చేసిన పన్నులకు సంబంధించి రాష్ట్రాల వారీగా వివరాలు కోరుతూఎంపీ పుట్టా మహేష్ కుమార్ అడిగిన ప్రశ్నకు కేంద్ర మంత్రి సమాధానం ఇస్తూ. క్రిఫ్టో ఎక్ఛేంజిల నుంచి 2024- 25 ఏడాదికి వసూలు చేసిన ఆదాయపన్ను లెక్కల ప్రకారం 293.40 కోట్లతో మహారాష్ట్ర మొదటి స్థానంలో ఉండగా, 133.94 కోట్లతో గుజరాత్ రెండో స్థానంలో ఉందని తెలిపారు. క్రిఫ్టో ఎక్ఛేంజిలు తక్కువగా ఉన్న ఆంధ్ర ప్రదేశ్ 12 లక్షల పన్ను వసూళ్లతో 10వ స్థానంలో ఉన్నట్లు తెలిపారు.

## హత్య కేసులో నిందితుడికి ఐదేళ్ల జైలు శిక్ష

**- నిందితుడిని పట్టించిన సిసి కెమేరా**

**ఏలూరు,మేజర్‌న్యూస్ :** ఏలూరు 11 టౌన్ పోలీస్ స్టేషన్ పరిధిలో 2017 సం.ములో జరిగిన హత్యకేసులో నిందితుడు బత్తిన బ్రహ్మయ్య అనే రాంబాబు కు జిల్లా సెషన్స్ జడ్జి ఐదేళ్ల జైలు శిక్ష విధించారు. బ్రహ్మయ్య అనే కారు డ్రైవరు అను అతనిపై నేరం రుజువు అయినందున 5 సంవత్సరాల ఖైదు విధించిన ఏలూరు జిల్లా 2వ అడిషనల్ డిస్ట్రిక్ట్ అండ్ సెషన్స్ జడ్జ్ యు.ఇందిరా ప్రియా దర్శిని.జిల్లాలో ప్రత్యేక ప్రాధాన్యత కలిగిన కేసుల పర్యవేక్షణ కోసం ఏర్పాటు చేయబడిన కోర్టు మానిటరింగ్ సెల్ పనితీరు కారణంగా మరో కీలక కేసులో ముద్దాయికి శిక్షపడింది.కేసువివరాలు

- తరువాయి 2లో..

## చోరి చేసిన నిందితుడు అరెస్టు రూ.6 లక్షల నగలు స్వాధీనం



**- దొంగతనం కేసును ఛేదించిన నిడమర్రు ఎస్ఐ రమేష్,సిబ్బంది**

**ఏలూరు,మేజర్‌న్యూస్:** జిల్లా ఎస్పీ కె.ప్రతాప్ శివకిషోర్ ,డీఎస్పీ డి.శ్రావణ్ కుమార్ ఆదేశాలపై నిడమర్రు పోలీసులు రాత్రిపూట జరిగిన దొంగతనం కేసును ఛేదించిన నిడమర్రు ఎస్ఐ ఎస్. ఎన్.వి.వి.రమేష్ సిబ్బంది రాత్రిపూట దొంగతనంకు పాల్పడుతున్న ముద్దాయిని అదుపులోకి తీసుకొని అతని వద్ద నుండి రూ.6 లక్షల విలువైన బంగారం ఆభరణాలను స్వాధీనం చేసుకున్నారు.నిందుతుడు నిడమర్రు మండలం,గుణపర్రు గ్రామంలో సెప్టెంబర్ 29వ తేదీన రాత్రిపూట జరిగిన దొంగతనానికి సంబంధించి,కేసు

- తరువాయి 2లో..

## సమాజ అభ్యున్నతిలో జర్నలిస్టుల పాత్ర ఎంతో కీలకం

**- అర్హులైన దెందులూరు నియోజకవర్గ విలేకరులకు వారం రోజుల్లో ఇంటి స్థలం**

**- ఎమ్మెల్యే చింతమనేని ప్రభాకర్ వెల్లడి**






**పెదవేగి,మేజర్‌న్యూస్ :** పెదవేగి గ్రామంలో జరిగిన ఆంధ్రప్రదేశ్ యూనియన్ ఆఫ్ వర్కింగ్ జర్నలిస్ట్స్ దెందులూరు నియోజకవర్గ స్థాయి సమావేశంలో ముఖ్య అతిథిగా ఎమ్మెల్యే చింతమనేని పాల్గొని నూతన కమిటీ సభ్యులకు శుభాకాంక్షలు తెలిపారు. సమాజ అభ్యున్నతిలో జర్నలిస్టుల పాత్ర ఎంతో కీలకమని,వ్యవస్థలో జరిగే తప్పులను నిష్పక్షపాతంగా ఎత్తిచూపటమే అసలైన జర్నలిజం అని, జర్నలిస్టుల కుటుంబాలను సైతం తమ సొంత కుటుంబ సభ్యులుగా వారి సంక్షేమానికి అండగా నిలుస్తానని తెలిపారు.కార్యక్రమంలో ముందుగా సుదీర్ఘకాలంగా జర్నలిజంలో సేవలు అందించి, ఇటీవల కాలంలో అసువులు బాసిన జర్నలిస్టు మిత్రుల ఆత్మకు శాంతి కలగాలని ప్రార్థిస్తూ రెండు నిమిషాల పాటు అందరూ మౌనం పాటించారు. పెదవేగి మండలం ఆంధ్రజ్యోతి పత్రిక సీనియర్ రిపోర్టర్ తాతా సూరిబాబు అధ్యక్షులుగా ఏర్పడిన దెందులూరు నియోజకవర్గం ఏపీయూడబ్ల్యూజే నూతన కమిటీకి ఎమ్మెల్యే చింతమనేని ప్రభాకర్ అభినందనలు తెలిపారు.అనంతరం కార్యక్రమం ముఖ్య అతిథి చింతమనేని ప్రభాకర్ని జర్నలిస్టు యూనియన్ ఆధ్వర్యంలో

- తరువాయి 2లో..

# బీసీలకు జగన్ క్షమాపణ చెప్పాలి

**– జాతీయ బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర నేత బిఎస్సార్ డిమాండ్**



**కైకలూరు, మేజర్ న్యూస్:** బీసీ సామాజికవర్గానికి చెందిన ఉన్నతాధి ,కారులు కాలుష్య నియంత్రణ మండలి ఛైర్మన్ పి.కృష్ణయ్య, సీనియర్ ఐపీఎస్ అధికారి జి.గోపీనాథను అవమానిస్తూ వైసీపీ అధినేత జగన్ చేసిన వ్యాఖ్యలపై జాతీయ బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బూరుబోయిన శ్రీనివాసరావు (బిఎస్సార్) సోమవారం ఓ ప్రకటనలో మండిపడ్డారు.మాజీ ఐఏఎస్, బీసీ కులానికి చెందిన కృష్ణయ్య యాదవ్, ఐపీఎస్ అధికారి గోపీనాథ్ జెట్టిపై అనుచిత వ్యాఖ్యలు చేసిన మాజీ సీఎం జగన్ యాదవులకు క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు.

గోపీనాథ్ జెట్టి, కృష్ణయ్యలను వాడు.వీడు అంటూ సంబోధించడం ఎంత వరకు సమంజసమని ప్రశ్నించారు.జగన్ చేసిన వ్యాఖ్యలను వెనక్కి తీసుకొని, క్షమాపణ చెప్పాలని (బిఎస్సార్) డిమాండ్ చేశారు.జగన్ బహిరంగ క్షమాపణ చెప్పకపోతే పోరాటాన్ని ఉధృతం చేస్తామని బిఎస్సార్ హెచ్చరించారు.

## సమాజ అభ్యున్నతిలో జర్నలిస్టుల పాత్ర ఎంతో కీలకం

**మొదటిపేజి తరువాయి**

శాలువాలు, పుష్పగుచ్ఛలు అందించి ఘనంగా సత్కరించారు.అదేవిధంగా కార్యక్రమంలో పాల్గొన్న సీనియర్ జర్నలిస్టులను నూతన కమిటీ సభ్యులు ఘనంగా సత్కరించారు.ఈ సందర్భంగా చింతమనేని ప్రభాకర్ మాట్లాడుతూ ఎంతో మంది సీనియర్ జర్నలిస్టులతో తనకి దాదాపు 30 సంవత్సరాలుగా పరిచయం ఉంది అని,అయితే ఇన్ని ఏళ్ల పరిచయ కాలంలో ఏనాడు మరొక వ్యక్తిపై చెడు వార్తలు రాయమని నేను ఎవరిని కోరలేదని అన్నారు.

నియోజకవర్గంలో ఏ జర్నలిస్టుకు కూడా సొంత ఇల్లు లేదు అనే మాట లేకుండా, వాళ్లకి ఉచిత ఇంటి స్థలాన్ని కేటాయించి అండగా నిలుస్తామని భరోసా ఇచ్చారు. దెందులూరు నియోజకవర్గ పరిధిలోని అర్హులైన జర్నలిస్టులకు ఇళ్ల స్థలాలు కేటాయించడానికి వారం రోజుల్లో ప్రక్రియ పూర్తి చేసేలా సైతం చర్యలు చేపడతామన్నారు.ఈ కార్యక్రమంలో విజయరాయి సొసైటీ ఛైర్మన్ బొప్పన సుధాకర్, పెదవేగి సొసైటీ ఛైర్మన్ తాతా సత్యనారాయణ , గ్రామ సర్పంచ్ తాతా శ్రీ రామ్ మూర్తి , సహా పలువురు సీనియర్ జర్నలిస్టులు, నియోజకవర్గ జర్నలిస్టులు పాల్గొన్నారు.

## సహకార ఉద్యోగుల ధర్నా



**భీమడోలు, మేజర్ న్యూస్:** తమ సమస్య లను పరిష్కరించాలని కోరుతూ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర వ్యవ సాయ సహ కార సంఘాల యూని యన్ ఐక్యవేదిక (జె.ఎ.సి)ఆధ్వర్యంలో భీమడోలు డిసిసిబి శాఖ పరిధిలోని ఐదు సహకార సంఘాలకు చెందిన అధికారులు, సిబ్బంది సోమవారం డిసిసిబిశాఖ వద్ద ధర్నా కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సిఐటియు తరఫున మండల కన్వీనర్ కె. వెంకటేశ్వరరావు పాల్గొన్నారు .వారి ధర్నాకు సంఘీభావం తెలిపారు. జె.ఎ.సి. జిల్లా కోశాధికారి ఎం.వీరయ్య, సిఐటియు మండల కన్వీనర్ వెంకటేశ్వరరావు ప్రసంగించారు. తమ న్యాయబద్ధమైన 12 డిమాండ్లను అంగీకరించాలని కోరుతూ డిసిసిబి భీమడోలు శాఖ మేనేజర్ రమేష్ కు వినతి పత్రానికి సమర్పించారు. సమస్యలు పరిష్కారం కాకుంటే ఈనెల 16వ తేదీన ఏలూరులోని డిసిసిబి కార్యాలయం వద్ద ధర్నా కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు తెలిపారు. కార్యక్రమానికి సహకార సంఘాల సిఇఓలు జె.రాంబాబు(గుణ్ణంపల్లి) ,పి.శివకుమార్ (పూళ్ళ),సుబ్బారావు (భీమడోలు),, పెద్దిరాజు (సీతంపేట) నాయకత్వం వహించగా, సుమారు 50 మంది సిబ్బంది ధర్నా కార్యక్రమంలో పాల్గొన్నారు.

# అత్యాచార నిందితుల అరెస్టు

**మొదటిపేజి తరువాయి**

ఈ వినూత్న చర్య తీసుకున్నారు. రౌడీ షీటర్లు, రౌడీయిజానికి, లేదా ఇతర అసాంఘిక కార్యకలాపాలకు పూనుకుంటే ఉపేక్షించేది లేదని, వారిపై చట్టప్రకారం కఠినంగా శిక్షిస్తామని పోలీస్ అధికారులు స్పష్టం చేశారు.



## సిఐటియు మహాసభలు జయప్రదం చేయాలి

**ఇరగవరం,మేజర్న్యూస్ :**సీఐటీయూ 18 వ అఖిలభారత మహాసభలను జయప్రదం చేయాలని సిఐటియు మండల కమిటీ కన్వీనర్ జిత్తిగ రామాంజనేయులు కార్మికులకు విజ్ఞప్తి చేశారు. సోమవారం ఇరగవరం మండల కేంద్రంలో సిఐటియు అఖిలభారత 18వ మహాసభ గోడపత్రికను విడుదల చేసినట్లు చెప్పారు. ఈ సందర్భంగా రామాంజనేయులు మాట్లాడుతూ సిఐటియు మహాసభలకు ప్రాధాన్యత ఉందని తెలిపారు.బిజెపి పార్టీ అధికారంలోనికి వచ్చిన నాటి నుండి కార్మిక చట్టాలను తుంగలో తొక్కుతున్నారు. 44 కార్మిక చట్టాలను మూడు కోడ్స్ గా మార్చారన్నారు. కార్మికులు అనేక పోరాటాలు ఉద్యమాలు చేసి సాధించుకున్న 8 గంటల పని దినాన్ని 12 గంటలకు పెంచారని రాత్రిపూట మహిళలు కూడా కర్మాగారాల్లో పనిచేయాలని చట్టాన్ని సవర్ణ చేశారని కనీస వేత చట్టాలు అమలు చేయడం లేదని ప్రభుత్వ సంస్థలను ప్రైవేటీకరణ చేస్తున్నారని అన్నారు. చట్టాలన్నీ పూర్వ విధానాన్ని అమలు చేయాలని రామాంజనేయులు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలను డిమాండ్ చేశారు ఈ కార్యక్రమంలో సిఐటియు నాయకులు కామన మునిస్వామి, డి.విజయలక్ష్మి, కె.అరుణ కుమారి,కె రామకృష్ణ,డి. కనికేశ్వరరావు, తదితరులు పాల్గొన్నారు.

## బుట్టాయిగూడెం - జంగారెడ్డిగూడెం ప్రధాన రహదారికి మహర్దశ..

**చెప్పినట్టుగానే చేసిన ఎమ్మెల్యే చిర్రి బాలరాజు..**
**సోమవారం ప్రారంభించిన రోడ్డు నిర్మాణ పనులు..**
**రూ. 4 కోట్లు మంజూరు..**

**బుట్టాయిగూడెం,మేజర్ న్యూస్:** ఏజెన్సీ ప్రాంత ప్రజల సమస్య తీరనుంది. రహదారికి మహర్దశ కలగనుంది. కూటమి ప్రభుత్వం చెప్పినట్టుగానే చేసింది. తాము అధికారంలోకి వచ్చిన వెంటనే బుట్టాయిగూడెం నుండి జంగారెడ్డిగూడెం వెళ్లే ప్రధాన రహదారి నిర్మాణం చేస్తామని చెప్పినట్టుగానే చేసింది. రోడ్డు నిర్మాణానికి ఎమ్మెల్యే చిర్రి బాలరాజు చేసిన కృషి ఫలితంగానే రోడ్డుకు మహర్దశ కలుగుతుంది. బుట్టాయిగూడెం నుండి జంగారెడ్డిగూడెం వెళ్లే ప్రధాన రహదారి అధ్వాన్నంగా ఉండడంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులకు గురయ్యారు. ఏజెన్సీ ప్రాంతం నుండి నిత్యం వేలాది మంది ప్రయాణికులు వివిధ పనులపై ఈ రహదారిపై ప్రయాణిస్తుంటారు. రోడ్డు గోతుల మయంగా ఉండడంతో వాహనదారుల పడిన ఇబ్బందులు వర్ణనాతీతం అని చెప్పవచ్చు. గత వైసిపి ప్రభుత్వంలో ప్రజా ప్రతినిధులు పట్టించుకోక పోవడంతో ప్రజలు తీవ్ర అసహనం వ్యక్తం చేశారు. ఎన్నోసార్లు అధికారులకు ప్రజాప్రతినిధులకు మొరపెట్టుకున్న పట్టించుకునేవారు లేకపోయారు. ప్రస్తుత ఎమ్మెల్యే చిర్రి బాలరాజు ఎన్నికల ముందు తాము అధికారంలోకి వచ్చిన వెంటనే రోడ్డు నిర్మిస్తామని హామీ ఇచ్చారు. సొంత





ఊరికి రోడ్డు వేయించుకోలేని వారు ఉన్నారని తాము అధికారంలోకి వచ్చిన వెంటనే నేను చేసి చూపిస్తానని బుట్టాయిగూడెం సెంటర్లో బహిరంగంగా చెప్పారు. . అధికారంలోకి వచ్చిన తరువాత అన్నట్టుగానే రోడ్డు నిర్మాణ పనులకు రూ.4 కోట్లు నిధులు మంజూరు చేయించారు. రోడ్డు నిర్మాణ పనులు ప్రారంభించినప్పటికీ వివిధ కారణాలవల్ల రెండుసార్లు రోడ్డు నిర్మాణ పనులు వాయిదా పడ్డాయి. అయినప్పటికీ రోడ్డు నిర్మించాలనే పట్టుదలతో జిల్లాస్థాయి అధికారులతో ఎప్పటికప్పుడు మాట్లాడి రోడ్డు నిర్మాణానికి కృషి చేశారు. ఎన్నికల ముందు చెప్పినట్టుగానే చేసి చూపించారని ప్రజలు ప్రశంసిస్తున్నారు. ఈ రహదారి నిర్మాణంతో ప్రయాణికుల కష్టాలు తీరనున్నాయని అందుకు ఎమ్మెల్యే చిర్రి బాలరాజు కి ఏజెన్సీ ప్రాంత ప్రజలు కృతజ్ఞతలు తెలియజేస్తున్నారు.

## పవిత్ర తిరుమలలో మాఫియా రాజ్యం నడిపిన జగన్

**మొదటిపేజి తరువాయి**

జగన్కు ప్రజలమీదకన్నా, నేరగాళ్ళు, దోపిడీదారులు,బెట్టింగ్ మాఫియా,లిక్కర్ మాఫియా మీదే ప్రేమ ఎక్కువన్నారు. ప్రతిపక్ష హోదా కూడా లేకుండా, ప్రజలు తీర్పిచ్చినా జగన్ వైఖరిలో మార్పు కనిపించడం లేదన్నారు. వైసీపీ బ్రతుకంతా అబద్ధాలు, అసత్య లేనన్నారు. ఒక్క ఛాన్స్ అంటూ అధికారంలోకి వచ్చిన జగన్ రాష్ట్రాన్ని ఇరవై ముప్పై ఏళ్లు వెనక్కి తీసుకెళ్లి రాష్ట్రాన్ని ఆర్థికంగా విచ్ఛిన్నం చేశాడన్నారు.

## హత్య కేసులో నిందితుడికి ఐదేళ్ల జైలు శిక్ష

**మొదటిపేజి తరువాయి**

ఈవిధంగా ఉన్నాయి .ఏలూరు 2 టౌన్ క్రిమినల్ నంబర్ 405/2017, నంబర్ యు/ఎస్ 302, 201ఐపీసీ ముద్దాయి అయినబత్తిన బ్రహ్మయ్య అనే రాంబాబు తండ్రి వీర రాఘవులు 7వ రోడ్ చాణక్యపురి కాలనీ, ఏలూరు అను అతను గల్లా నాంచారయ్య తండ్రి నాగభూషణం గుడ్లవల్లేరు కృష్ణాజిల్లా ఫిర్యాదిదారుని తాతయ్య డాక్టర్ గల్లా రాజేశ్వరరావు వద్దరెండు సంవత్సర ముల నుండి పనిచేస్తున్నారు. 2017 నవంబర్ 24వ తేదీ గల్లా నాంచారయ్య తలకు బలమైన గాయం తగిలి పడిపోయి ఉన్నట్లు అంతట గల్లా నాంచారయ్యను ఆంధ్ర హాస్పిటల్ నందు జాయిన్ చేయగా అతను చికిత్స పొందుచు మరణించినట్లు ఫిర్యాదులో పేర్కొన్నారు. తరువాత డాక్టర్ రాజేశ్వరరావు హైదరాబాదు నుండి వచ్చి సీసీటీవీలను పరిశీలన చేయగా ముద్దాయి గల్లా నాంచారయ్యతో కారు డ్రైవర్ పార్కింగ్ సమయంలో పడిన గొడవలో నేలపై ఉన్న రక్తపు మరకలను శుభ్రం చేసింది. తరువాత,వారు కారులో బయలుదేరి సాయంత్రం 5.30 గంటలకు తిరిగి వచ్చి యథాతథంగా పార్క్ చేశారు.గాయపడిన వ్యక్తి రాత్రి 9.30 గంటల వరకు వరండాలో, బయట తిరిగాడు, తరువాత, అతని గాయం ప్రభావం రక్తం కోల్పోవడం వల్ల అతను డ్రైనేజీపై పడిపోయాడు. చికిత్స పొందుతూ గల్లా నాంచారయ్య ఏలూరు ఆంధ్రా ఆసుపత్రిలో చికిత్స పొందుతూ 2017 నవంబర్ 11వ తేదీన ఉదయం 10 గంటలకు మరణించాడు. ఆ సమాచారం మేరకు అప్పటి ఏలూరు టూ టౌన్ ఇన్స్పెక్టర్ జి.మధుబాబు కేసు నమోదు చేసి సదరు కేసులో దర్యాప్తును పూర్తి చేసి ముద్దాయి లను అరెస్టు చేసినట్లు, తరువాత అప్పటి ఇన్స్పెక్టర్ బి.ఆది ప్రసాద్ కేసులో ఛార్జ్ షీట్ ను కోర్ట్ లో ఫైల్ చేశారు. సోమవారం ఏలూరు జిల్లా 2వ అడిషనల్ డిస్ట్రిక్ట్ అండ్ సెషన్స్ జడ్జ్ యూ.ఇందిరా ప్రియా దర్శిని న్యాయస్థానం ముద్దాయిపై నేరం రుజువు అయినందున 5 సంవత్సరాల జైలు శిక్ష విధించారు.ఈ కేసులో అడిషనల్ పబ్లిక్ ప్రాసిక్యూటర్ చింతమనేని రమేష్ వాదనలు వినిపించగా, కోర్టు మానిటరింగ్ సెల్ ఇన్స్పెక్టర్ ఎం.సుబ్బారావు, ఏలూరు 2 టౌన్ ఇన్స్పెక్టర్ అశోక్ కుమార్ ,పోలీస్ కానిస్టేబుల్ 2066 పి చిరంజీవి,సిఎంసీ హెడ్ కానిస్టేబుల్ ఎం.నాగేశ్వరరావు (394), ఎం.శ్రీనివాస్ (1838) హెడ్ కానిస్టేబుల్ 1897 బి.మల్లిఖార్జునరావు సకాలంలో సాక్షులను హాజరు పరిచి, కేసులో కీలక పాత్ర పోషించారు.

## చోరి చేసిన నిందితుడు అరెస్టు రూ.6 లక్షల నగలు స్వాధీనం

**మొదటిపేజి తరువాయి**

నమోదు చేశారు. నిడమర్రు సి.ఐ. ఎన్.రజినీ కుమార్ నేతృత్వంలో, ఎస్ఐ ఎస్.ఎన్.వి.వి రమేష్ సిబ్బందితో సీసీ కెమెరాలు, ఆధునిక పరిజ్ఞానాన్ని ఉపయోగించి నిందితుడిని అరెస్ట్ చేసారు. కాకులపాటి పూర్ణ సుభాష్ గుణపర్రు అనే యువకుడు ఈ నెల 7వ తేదీ శుక్రవారం సాయంత్రం 6.15 గంటలకు అరెస్టు చేసి 48 గ్రాముల బంగారు ఆభరణాలు (విలువ రూ.6 లక్షలు) స్వాధీనం చేసుకున్నట్లు ఎస్ఐ తెలిపారు.

**– ఆభరణాల వివరాలు –**నల్లపూసల దండ (23 గ్రా),బంగారపు పెద్ద గొలుసు (16.1 గ్రా), చిన్న బంగారపు గొలుసు (9.4 గ్రా). కేసులో నిందితుడిని తాడేపల్లిగూడెం జూనియర్ డివిజన్ కమ్ ఫస్ట్ క్లాస్ మేజిస్ట్రేట్ కోర్టులో హాజరుపరిచారు. ఈ కేసు దర్యాప్తులో కీలకంగా వ్యవహరించిన ఇన్స్పెక్టర్ రజినీ కుమార్,ఎస్ఐ ఎస్.ఎన్.వి.వి.రమేష్, కానిస్టేబుల్స్ బి.శ్రీను, జి.అంజినేయులు ,వై.యోగేశ్వర్ ను డీఎస్పీ డి శ్రావణ్ కుమార్ ఉన్నతా ధికారులు అభినందించారు.

# ప్రభుత్వ ఆసుపత్రి మార్చురిలో అవినీతిపై చర్యలు : సిపిఎం డిమాండ్



ఏలూరు,మేజర్ న్యూస్: ఏలూరు బోధన ఆసుపత్రి పోస్ట్ మార్టం విభాగంలో ధన దాహానికి మృతదేహాలను సైతం వదలని దుస్థితి నెలకొందని, జాలి, దయ లేకుండా నిబంధనలకు విరుద్ధంగా పోస్ట్ మార్టం చేసేందుకు భారీగా డబ్బులు వసూలు చేస్తున్నట్లు వస్తున్న వార్తలపై వెంటనే ఉన్నతాధికారులతో విచారణ జరిపించి, అవినీతికి పాల్పడ్డ వారిపై చర్యలు తీసుకోవాలని సిపిఎం ఏలూరు జిల్లా కమిటీ తరపున ఆ పార్టీ జిల్లా కార్యదర్శి ఎ.రవి సోమవారం ఒక ప్రకటనలో డిమాండ్ చేశారు. ఉమ్మడి పశ్చిమగోదావరి జిల్లాలో ఎంతో పేరుగాంచిన ఏలూరు జిల్లా ఆసుపత్రి బోధన ఆసుపత్రిగా మారిన తరువాత పరిస్థితులు అత్యంత దారుణంగా మారాయని ఆయన విమర్శించారు.చనిపోయిన వ్యక్తికి చెందిన కుటుంబాలు బాధలో ఉంటే పోస్ట్ మార్టం చేసేందుకు సంబంధిత వైద్యులు భారీగా డబ్బులు వసూలు చేయడం అత్యంత దారుణమన్నారు.నిరుపేద కుటుంబాలకు చెందిన వారైతే అడిగినంత డబ్బులు ఇవ్వలేక నానాయాతనలు పడుతున్నారని తెలిపారు.అడిగినంత డబ్బులు ఇవ్వకపోతే పోస్ట్ మార్టం ఆలస్యం చేయడం, తరువాత డెత్ సర్టిఫికెట్ ఎవరనే భయంతో అప్పో,సప్పో చేసి మరి అడిగినంత డబ్బులు చెల్లించాల్సిన పరిస్థితులు దాపు రించాయని ఆవేదన వ్యక్తం చేశారు. ఒక అంచనా ప్రకారం నెలకు ఆసుపత్రికి దాదాపు 45 నుండి 50 వరకు పోస్ట్ మార్టం కేసులు వస్తుంటాయని,ఒక్కో మృతదేహానికి కనీసం 5వేలు చొప్పున లెక్క వేసుకున్న దాదాపు 2.50 లక్షల రూపాయలు అవినీతి జరుగుతుందని ఆరోపించారు.జిల్లా కలెక్టర్ ఈ వ్యవహారంలో జోక్యం చేసుకోవాలని ఆయన కోరారు.

## వేలాంగిణి మాత విగ్రహాన్ని ఆవిష్కరించిన బిషప్ జయరావు



జంగారెడ్డిగూడెం,మేజర్ న్యూస్: జంగారెడ్డిగూడెం మండలంలోని లక్కవరంలో వేలాంగిణి మాత విగ్రహ ఆవిష్కరణలో ఏలూరు పీఠాధిపతులు పొలిమేర జయరావు పాల్గొన్నారు. లక్కవరంలో ఆర్.సి.యం చర్చి దగ్గర ఏర్పాటు చేసిన విగ్రహాన్ని ఏలూరు పీఠాధిపతులు పొలిమేర జయరావు ఆవిష్కరించారు.ఈ కార్యక్రమంలో ఆలయ స్థల దాతలు మహంకాళి బాబు,కుమారులు మురళి, శ్రీనివాసులు, తదితరులు పాల్గొన్నారు.వారిని పీఠాధిపతులు అభినందించారు.

## కొండగూడెం సెమీ క్రిస్మస్ వేడుకల్లో వైసిపి ఇంచార్జ్ విజయరాజు



కామవరపుకోట,మేజర్‌న్యూస్: మండలంలోని కొండగూడెం గ్రామంలో జరిగిన సెమీ క్రిస్మస్, పుట్టిన రోజు వేడుకల్లో నియోజకవర్గ వైసీపీ కన్వీనర్ కంభం విజయరాజు ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. మండల ఎస్సీ సెల్ అధ్యక్షులు, కామవరపుకోట పంచాయతీ బోర్డ్ మెంబర్ సిరిశెట్టి సిద్దిరాజు ఇంట్లో సెమీ క్రిస్మస్ వేడుకలతో పాటు సిద్దిరాజు కుమార్తె జన్మదిన వేడుకలు నిర్వహించారు. కార్యక్రమంలో విజయరాజుతో పాటు మండల వైసీపీ అధ్యక్షులు రాయంకుల సత్యనారాయణ, వీరిశెట్టిగూడెం సర్పంచ్ దేవరపల్లి రామ్ మోహన్ రావు, నియోజకవర్గ ప్రచారకమిటీ అధ్యక్షులు మేరుగు బాబురావు, మాజీ సొసైటీ చైర్మన్ గుర్రాల రవి, వైసీపీ స్టేట్ ఎస్సీ సెల్ కార్యదర్శి భీమిరెడ్డి వెంకన్నబాబు, పీటర్, మానుకొండ దేవరాజు, జోడాల వెంకట్, నిట్టా రోహిత్. అచ్యుత్య. సకలబత్తుల అనిల్. కొండగూడెం గ్రామ ప్రెసిడెంట్ చీకట్ల రమేష్. మహేష్. నాగార్జున, కొండగూడెం గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## సిపిఐ జిల్లా సమితి సభ్యులు బాలకృష్ణకు పలువురి సంతాపం



జంగారెడ్డిగూడెం,మేజర్ న్యూస్ : సిపిఐ ఏలూరు జిల్లా సమితి సభ్యుడు జంగారెడ్డిగూడెం మండల ఏఐటియుసి అధ్యక్షుడు పెసనగంటి బాలకృష్ణ మృతికి ఏపీ ప్రజానాట్యమండలి,జిల్లా కన్వీనర్ టీవీఎస్ రాజు ప్రజానాట్యమండలి సీనియర్ బుర్రకథ కళాకారుడు సబ్బి కనకారావు ప్రగాఢ సంతాపం తెలిపారు.బాలకృష్ణ పార్టీ ,కార్మిక సంఘాల ఉద్యమాలలో కీలకపాత్ర వహించి ఉద్యమాన్ని ముందు దుండి నడిపే వారిని కళాకారులను ఆప్యాయంగా పలకరించి అభిమానించే బాలకృష్ణ మృతికి జానపద కళాకారుల సంఘం అధ్యక్షుడు ఎల్ ఆర్ కృష్ణ బాబు తిరుపతి రమేష్ బాబు ప్రముఖ బురకథ కళాకారులు వీరమల్ల సత్యనారాయణ,తదితరులు బాలకృష్ణ మృతికి ప్రగాఢ సంతాపం తెలిపారు.

## రూ.13 లక్షల సీఎం సహాయ నిధి చెక్కులు పంపిణీ



తాడేపల్లిగూడెం, మేజర్ న్యూస్ : కూటమి ప్రభుత్వం పార్టీలకు అతీతంగా పేద ప్రజలకు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అందిస్తున్న సీఎం సహాయనిధి సద్వినియోగం చేయాలన్న రాష్ట్ర విప్ బొలిశెట్టి శ్రీనివాస్. ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో ఎమ్మెల్యే బొలిశెట్టి శ్రీనివాసు ఆదేశాల మేరకు సీఎం సహాయనిది చెక్కులను జనసేన అధ్యక్షుడు అడపా ప్రసాద్ 8 మంది లబ్ధిదారులకు రూ.13 లక్షల రూపాయలు చెక్కులని పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో అడపా ప్రసాద్ మాట్లాడుతూ ప్రజలకు వెన్నంటి నిలిచే నాయకుడిగా బొలిశెట్టి శ్రీనివాస్ పేద ప్రజల పాలిట అండగా నిలిచారని అన్నారు.

# డిజిటల్ బుక్‌ను ఆవిష్కరించిన వైసిపి నాయకులు



కుక్కునూర్,మేజర్ న్యూస్: కుక్కునూరు వైయస్సార్సీపీ పార్టీ కార్యాలయం యందు మాజీ ఎమ్మెల్యే బాలరాజు ఆదేశాల మేరకు డిజిటల్ బుక్‌ను మండల వైఎస్ఆర్సిపి కన్వీనర్ తాండ్ర రాజేష్, నాయకుల ఆవిష్కరించారు. ఈ సందర్భంగా తాండ్ర రాజేష్ మాట్లాడుతూ పార్టీ అధ్యక్షులు మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి ఆదేశాల మేరకు అన్యాయానికి గురైన కార్యకర్తలకు అండగా నిలిచేందుకు వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ రూపొందించిన"డిజిటల్ బుక్"ను అవిష్కరించము అనివారు అన్నారు. అన్యాయానికి గురైన ప్రతి వైయస్సార్సీపీ నాయకులకు, కార్యకర్తకు అండగా నిలిచేందుకు పార్టీ అధ్యక్షులు వైయస్ జగన్మోహన్ రెడ్డి డిజిటల్ బుక్ ను రూపొందించరని, ఈ డిజిటల్ బుక్ రెండు విధాలుగా పనిచేస్తుందని,ఒకటి డిజిటల్ బుక్ పోర్టల్ %ఎఅస్త్రఅ-ఖ్రీఎశీశీ.ఐవఎంఏఞ్ఞూ.ఓశీఎ% లో ఫోటోలు, ఆధారాలు కూడా అప్లోడ్ చేయవచ్చని,రెండవదిగా ఐ.వి.ఆర్.ఎస్ నెంబర్ 040-49171718 ద్వారా కూడా కార్యకర్తలు ఫిర్యాదు చేయవచ్చని అన్యాయానికి గురైన కుక్కునూరు మండల నాయకులూ కార్యకర్తలు డిజిటల్ బుక్ ను వినియోగించుకోవాలని అన్నారు.ఈ కార్యక్రమంలో మండల నాయకులూ రాయి సత్యనారాయణ మల్లెల చంటి రావు వినోద్ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## ప్రొఫెసర్ ప్రసన్న కుమార్ కు పి.హెచ్.డి. ప్రదానం

– ఎన్ఆర్ఐ కళాశాల చైర్మన్ డా॥ఆర్.వెంట్రావు వెల్లడి




ఆగిరిపల్లి,మేజర్ న్యూస్: మండల పరిధి పోతవరప్పాడు గ్రామ శివారు గోపాలపురం లో ఉన్న ఎన్.ఆర్.ఐ. ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ, ఎలక్ట్రానిక్స్ అండ్ కమ్యూనికేషన్ ఇంజనీరింగ్ విభాగంలో అసిస్టెంట్ ప్రొఫెసర్‌గా సేవలందిస్తున్న ఐనంపూడి ప్రసన్న కుమార్‌కు వెల్ టెక్ యూనివర్సిటీ, చెన్నై వారు పి.హెచ్.డి. డిగ్రీ ప్రధానం చేసినట్లు ఎన్ఆర్ఐ కళాశాల చైర్మన్ డా॥ఆర్. వెంట్రావు సోమవారం తెలిపారు.ఈ సందర్భంగా చైర్మన్ వెంకట్రావు మాట్లాడుతూ వెల్ టెక్ యూనివర్సిటీ, ఎలక్ట్రికల్ అండ్ ఎలక్ట్రానిక్స్ ఇంజనీరింగ్ విభాగాధిపతి ఆచార్యులు డా॥ పి. చంద్రశేఖర్ పర్యవేక్షణలో అనాలిసిస్ అండ్ డిజైన్ ఆఫ్ నోవెల్ సాఫ్ట్ స్విచింగ్ హై వోల్టేజ్ గైన్ డిసి టు డిసి కన్వర్టర్స్ ఫర్ రిన్యూవబుల్ ఎనర్జీ అప్లికేషన్స్ అను అంశంపై పరిశోధన గావించారని,తన పరిశోధనా కాలంలో ఐనంపూడి ప్రసన్న కుమార్ 2 స్కోపస్ ఇండెక్స్ జర్నల్స్ ప్రచురించారని పేర్కొన్నారు., ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ డా॥ సి.నాగభాస్కర్‌అకడమిక్ డైరెక్టర్ డా॥ జి.సాంబశివరావు, ఎలక్ట్రికల్ అండ్ ఎలక్ట్రానిక్స్ ఇంజనీరింగ్ విభాగాధిపతి డా॥ఎన్.సాంబశివరావుఅడ్మిన్ డైరెక్టర్ డా॥డి.కైలాస రావు,ఇతరవిభాగాధిపతులు, అధ్యాపక, అధ్యాపకేతర సిబ్బంది తదితరులు పాల్గొని డా॥ఐనంపూడి ప్రసన్న కుమార్‌ను అభినందించారు.

## క్యాన్సర్ రోగికి ఆర్థిక సహాయం




పాలకొల్లు,మేజర్ న్యూస్: యలమంచిలి మండలం పోలవరం గ్రామానికి చెందిన పోత్తూరు నరసింహ రాజు వైద్యానికి పాలకొల్లు కాస్మో క్లబ్ ఆర్థిక సహాయం 40 వేలు అందజేశారు, నరసింహ రాజు నోటి క్యాన్సర్ వ్యాధితో బాధపడుతున్నారు.వీరు చాలా ఆర్థికంగా ఇబ్బందులు పడుతున్నారుని తెలుసుకుని కాస్మో క్లబ్ అధ్యక్షులు గొట్టుముక్కల గాంధీ భగవాన్ రాజు సూచనల మేరకు క్లబ్బు సెక్రెటరీ వేగిరాజు వెంకట సోమరాజు రాజు క్లబ్బు తరపున రూ.20వేలు క్షత్రియ సంక్షేమ పరిషత్తు అధ్యక్షులు చేకూరు సూరిబాబు కార్యదర్శి డాక్టర్ కెవిఎస్ఎన్ వర్మ పరిషత్ తరపున రూ.10వేలు, జున్నూరు గ్రామానికి చెందిన ప్రముఖ రైస్ మిల్లర్ పెన్మెత్స రామచంద్ర రాజు రూ.10వేలు ఆర్థిక సాయం చేశారు. ఈ మొత్తం 40 వేల రూపాయలు కాస్మో క్లబ్బు వద్ద పేషెంట్ కుమార్తె లక్ష్మి,అల్లుడు ముదునూరి శ్రీనివాసరాజు కు అందజేశారు,ఈ కార్యక్రమంలో వసుదా ఫౌండేషన్ కన్వీనర్ పెన్మచ్చ బుద్ధ రాజు, క్షత్రియ పరిషత్ ఈసీ మెంబర్ పోత్తూరు వరప్రసాద్ రాజు,క్లబ్బు ఈసీ మెంబర్ కలిదిండి గణపతి రాజు,సభ్యులు అల్లూరు తిమ్మరాజు పాల్గొన్నారు. ఆర్థిక సహాయం చేసిన దాతలకు పేషెంట్ కుటుంబ సభ్యులు ధన్యవాదాలు తెలియజేశారు,

## నెడ్ క్యాప్ చే సమాచార హక్కు చట్టంపై అవగాహన ర్యాలీ




ఏలూరు,మేజర్ న్యూస్ : సమాచార హక్కు చట్టం అమలులోకి వచ్చి 20 సంవత్సరములు పూర్తయిన సందర్భంగా ఈ చట్టంపై ప్రతీ ఒక్కరు అవగాహన కలిగి ఉండాలని నెడ్ క్యాప్ అధికారులు సూచించారు.సమాచార హక్కు చట్టం వార్షిక ఉత్సవాలలో భాగంగా నెడ్ క్యాప్ కార్యాలయం అధికారులు, సిబ్బంది శనివారపుపేట లో సోమవారం ర్యాలీ నిర్వహించి,ప్రజలకు, విద్యార్థులకు సమాచార హక్కు చట్టంపై అవగాహన కల్పించారు.

# సమాజంలో మార్పులకు అనుగుణంగా నడుచుకోవాలి





**– కాపు వ్యాపారస్తులు ఐక్య వేదికలో**
**కె9 గౌరవాధ్యక్షుడు దాకారపు కృష్ణ**
**– పదవులు పొందిన కాపు నేతలకు ఘన సత్కారం**

**జంగారెడ్డిగూడెం,మేజర్‌న్యూస్ :** భవిష్యత్ అంతా వ్యాపార రంగంలో ఉన్న వారిదే నని కాపు సామాజిక వర్గం దాన్ని అందుకోవాలని ప్రముఖ చార్టర్డ్ అకౌంటెంట్ కె9 గౌరవ అధ్యక్షుడు దాకారపు కృష్ణ అన్నారు. కమ్యూనిటీ రాజకీయాలు,వ్యాపారం ఈ మూడింటినీ యువత సమన్వయ పర్చుకుంటే వారే విజేతలని విశ్లేషణ చేశారు.

కాపు సంక్షేమ సంఘం కె.9 ఆధ్వర్యంలో ఆదివారం రాత్రి స్థానిక రోటరీ కమ్యూనిటీ హాల్లో జరిగిన కాపు వ్యాపారస్తుల ఐక్య వేదికకు కె9అధ్యక్షుడు తొమ్మి దేళ్ల శ్రీనివాసరావు అధ్యక్షత వహించగా కార్యదర్శి శీలం కృష్ణం రాజు కార్యక్రమాన్ని రూపకల్పన చేశారు.కె. 9వాణిజ్య విభాగం చైర్మన్ ప్రగడ కిరణ్ ఆధ్వర్యంలో సమావేశం జరిగింది.మెట్ట ప్రాంత కాపు సంఘం అధ్యక్షుడు వగ్వాలపుల్లా రావు ప్రత్యేక ఆహ్వానితులు గా పాల్గొన్నారు.ముఖ్య అతిధిగా విచ్చేసిన సంఘ గౌరవాధ్య క్షుడు దాకారపు కృష్ణ వ్యాపార రంగం లో ఉన్నకాపులకుదిశానిర్దేశం చేశారు.సభాధ్యక్షుడు శ్రీనివాసరావు మాట్లా డుతూ కె9ఆధ్వర్యంలో చేపడుతున్న సామాజిక సేవా కార్యక్రమాలకు మంచి స్పందన వస్తోందని హర్షం వ్యక్తం చేసారు.కార్యదర్శి కృష్ణం రాజు గత మూడు మాసల్లో మూడు హెల్త్ క్యాంపులు నిర్వహించడం జరిగిందన్నారు.కె 9 వ్యవస్థాపక సభ్యులు గౌతు సత్యేంద్ర, రాఘవరాజు అదివిష్ణు సంఘ లక్ష్యాలను వివరించారు.డాక్టర్స్ విభాగం చైర్మన్ డా.దుట్టా శివ శంకర రావు, గౌరవ సలహా దారుడు రావూరి కృష్ణ కె9 ఉపాధ్య క్షుడుకటారివాసు,సహాయకార్యదర్శిమనికే సత్యనారాయణ, మహిళా విభాగం చైర్ పర్సన్ లక్ష్మి, యూత్ ఇంచార్జి బాదరాల నరేష్, ఆకుల ఏసు తదితరులు పాల్గొన్నారు. సామావేశాన్ని గణిత ఆనంద ప్రసాద్ నిర్వహించారు.

కోశాధికారి పి మోహన్ వందనసమర్పణ చేశారు.

**– సత్కారం పొందిన నాయకులు,ప్రజా ప్రతినిధులు –** కార్యక్రమంలో భాగంగా రాష్ట్ర పచ్చ దనం, పరిశుభ్రత కార్పొరేషన్ డైరెక్టర్ పాదం కృష్ణ, తడికలపూడి సొసైటీ అధ్యక్షుడు తూతాబాలాజీ, గుర్వాయిగూడెం అధ్యక్షుడు పారేపల్లిమధుబాబు, గుండు గొలను కుంట అధ్యక్షుడు అద్దంకి రామచంద్రశేఖర్,గుణ్ణంపల్లి అధ్యక్షుడుఅక్కిశెట్టి సుధాకర్,శెట్టి వారిగూడెం సొసైటీ అధ్యక్షుడు అది ధర్మా రావు,లక్ష్మి పురం సొసైటీ అధ్యక్షుడు అక్కి శెట్టి ప్రసాద్,జి.కొ త్తపల్లి అధ్యక్షుడు లేగల మహం కాళిపారి,జాతగిరి దేవస్థానం డైరెక్టర్ కొప్పుల, సురేంద్ర, మీడియా విభాగం చైర్మన్ కె ఎస్ శంకరరావును సత్కరించారు.

# ఆలయాల అభివృద్ధికి రూ. 7.80 కోట్లు మంజూరు

**– ఎమ్మెల్యే ఆరిమిల్లి రాధాకృష్ణ వెల్లడి**

**తణుకు,మేజర్‌న్యూస్ :** నియోజకవర్గంలోని 3ఆలయాల అభివృద్ధికి ప్రభుత్వం రూ.7.80 కోట్లు మంజూరు చేసిందని ఎమ్మెల్యే ఆరిమిల్లి రాధాకృష్ణ తెలిపారు.ఈ మేరకు సోమవారం ఒక ప్రకటన విడుదల చేశారు. ఇరగవరం మండలం రేలంగి లక్ష్మి నరసింహ స్వామి వారి ఆలయానికి రూ.3 కోట్లు, తణుకు మండలం దువ్వ దానేశ్వరి అమ్మవారి ఆలయానికి రూ. 3 కోట్లు, వేల్పూరు రుద్రేశ్వర



స్వామి ఆలయానికి రూ.1.80 కోట్లు ప్రభుత్వం మంజూరు చేసిందన్నారు. ఇటీవలి కాలంలో ఆలయాల అభివృద్ధి కోసం నిధులు కేటాయించాలని కూటమి ప్రభుత్వానికి చేసిన విజ్ఞప్తి మేరకు ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు నిధులను మంజూరు చేసినట్లు చెప్పారు.

30శాతం ప్రజల భాగస్వామ్యంతో ఈనిధులను ఆలయాల అభివృద్ధికి వినియోగించనున్నట్లు ఎమ్మెల్యే రాధాకృష్ణ పేర్కొన్నారు.

# పోలీసుల పరిష్కార వేదికకు 48 ఫిర్యాదులు





**– తక్షణ చర్యలకు జిల్లా ఎస్పీ కె.ప్రతాప్ శివ కిషోర్ ఆదేశం**

**ఏలూరు,మేజర్‌న్యూస్:** జిల్లాలో ప్రజల సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమాన్ని సోమవారం ఏలూరు జిల్లా పోలీస్ ప్రధాన కార్యాలయంలో గల సమావేశ మందిరంలో నిర్వహించారు. పబ్లిక్ గ్రీవెన్స్ రెడ్రెసల్, ఫిర్యాదుల పరిష్కార వేదిక కార్యక్రమంను జిల్లా ఎస్పీ కె.ప్రతాప్ శివ కిషోర్,,అదనపు ఎస్పీ ఎన్.సూర్యచంద్రరావు పాల్గొన్నారు.ఈ కార్యక్రమంలో ఫిర్యాదుల స్వీకరణలో పారదర్శకత పూర్తిగా "పేపర్‌లెస్" పద్ధతిలో నిర్వహించబడింది.ప్రజలు తమ విలువైన సమయాన్ని, డబ్బును వృథా చేయకుండా నేరుగా తమ సమీప సబ్–డివిజన్, సర్కిల్ పోలీసు అధికారులకు అంద చేయవచ్చని ఎస్పీ తెలిపారు.ఆన్‌లైన్ ద్వారా ఫిర్యాదులు చేయాలనుకునేవారు https://meekosam.ap.gov.in వెబ్‌సైట్‌ను ఉపయోగించుకోవచ్చని సూచించారు.ఫిర్యాదుల స్థితిని తెలుసుకోవడానికి 1100 టోల్–ఫ్రీ నెంబర్‌ను సంప్రదించ వచ్చని తెలియజేశారు. మొత్తం 48 ఫిర్యా దులు అందగా, వాటిలో ఎక్కువగా భూ వివాదాలు, కుటుంబ తగాదాలు,మోసపూరిత లావాదేవీలకు సంబంధించిన ఎక్కవ పిర్యాదులు అందినవి,ఎస్పీ ఫిర్యాదుదారుల తో నేరుగా మాట్లాడి వారి సమస్యల పరిష్కారానికి తక్షణ చర్యలు తీసుకుంటామని, సదరు ఫిర్యాదులపై చట్ట ప్రకారం విచారణచేసిని వేదికలను సమర్పించవలసి నదిగా క్రింది అధికారులకు తగిన సూచనలు సలహాలు ,ఆదేశాలు ఇచ్చారు. ఎవరైనా సైబర్ నేరాలకు గురైన వెంటనే 1930కు సమాచారం అందించిన ఎడల వారి యొక్క సహాయ సహకారాలను అందిస్తారని తెలిపారు.ఈ పబ్లిక్ గ్రీవెన్స్ కార్యక్రమానికి వచ్చిన ఫిర్యాదుదారులకు ఏలూరు శ్రీ సత్య సాయి సేవా సంఘం వారు భోజన ఏర్పాట్లు చేశారు.

## అర్జీల పరిష్కారానికి ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలి

**– జేసి డా.ఎం.జె.అభిషేక్ గౌడ ఆదేశం : పిజీఆర్ఎస్‌లో 363 అర్జీలు**



**ఏలూరు,మేజర్ న్యూస్ :** ప్రజా సమస్యల పరిష్కార వేదిక ద్వారా ప్రజలు సమర్పించిన అర్జీల పరిష్కారానికి అధికారులు ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని జిల్లా జాయింట్ కలెక్టర్ డా.ఎం. జె. అభిషేక్ గౌడ అధికారులను ఆదేశించారు. ఏలూరు కలెక్టరేట్ గోదావరి సమావేశ మందిరంలో సోమవారం జిల్లా స్థాయి ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమాన్ని జిల్లాస్థాయి అధికారులతో నిర్వహించారు. ఈ సందర్భంగా జాయింట్ కలెక్టర్ తో పాటు జిల్లా రెవెన్యూ అధికారి వి. విశ్వేశ్వరరావు, ఏలూరు ఆర్డిఓ అచ్యుత అంబరీష్, డీఆర్డీఏ పీడీ ఆర్.విజయరాజు, స్పెషల్ డిప్యూటీ కలెక్టర్లు ఎం.ముక్కంటి, భాస్కర్, దేవకీదేవి, ఏలూరు నగరపాలక సంస్థ కమీషనర్ ఏ.భానుప్రతాప్,సర్వే ఏడి అన్సారీ అర్జీలు స్వీకరించారు. ఈ సందర్భంగా జేసీ అభిషేక్ గౌడ మాట్లాడుతూ ఆయా శాఖల వారీగా వచ్చిన అర్జీలను పరిశీలించి నిర్దేశించిన సమయంలోగా పరిష్కరించేందుకు అవసరమైన చర్యలు చేపట్టాలన్నారు.

**– అందిన అర్జీలలో కొన్ని –** జంగారెడ్డిగూడెం మండలం పంగిడిగూడెంనకు చెందిన ప్రత్తి నాగమణి తనకు వితంతు పెన్షన్ మంజూరు చేయవలసిందిగా కోరారు. కామవరపుకోట మండలం కళ్లచెరువు గ్రామానికి చెందిన ఉప్పులూరి విజయ తన కుమార్తెకు విభిన్న ప్రతిభావంతుల పెన్షన్ నిలుపుదల చేసారని, తనకు న్యాయం చేయాలనీ కోరారు. ముదినేపల్లి మండలం వడలి గ్రామానికి చెందిన యార్లగడ్డ లక్ష్మి కనకదుర్గ తన అత్తింటివారు తనను మానసికంగా, శారీరకంగా హింసిస్తు న్నారని తనకు న్యాయం చేయాలనీ కోరారు. కుక్కునూరు కు చెందిన షేక్ సైదాబీ తన భర్త మరణించిన కారణంగా పోలవరం ప్రాజెక్ట్ ఆర్ అండ్ ఆర్ ప్యాకేజి ని తనకు మంజూరు చేయాలనీ కోరారు. మండవల్లి మండలం ఇంగిలిపాక లంక గ్రామానికి చెందిన ఘంటసాల విషు తన స్థలం ను గ్రామంలోని కొందరు కబ్జా చేసి, ఇళ్ల నిర్మాణం చేసుకున్నారని, తన స్థలం ను తనకు ఇప్పించాల్సిందిగా కోరారు.ద్వారతిరుమల మండలం దొరసానిపాడు గ్రామానికి చెందిన రాయపాటి శ్రీనివాసరావు తన గ్రామంలోని రహదారి స్థలాన్ని కొందరు ఆక్రమించి అక్రమ కట్టడాలు కడుతున్నారని, ఆక్రమణలను తొలగించాలని కోరారు. సంబంధిత శాఖల అధికారులు దరఖాస్తులను క్షేత్రస్థాయిలో పరిశీలించి నిర్దేశించిన సమయంలోగా పరిష్కరించాలని అధికారులను జాయింట్ కలెక్టర్ ఆదేశించారు. సోమవారం జరిగిన పీజిఆర్ఎస్ కార్యక్రమంలో 363 దరఖాస్తులు అందాయి. ఈ కార్యక్రమంలో వివిధ శాఖల జిల్లా అధికారులు, కలెక్టరేటు సిబ్బంది పాల్గొన్నారు.

## డిమాండ్లు పరిష్కరించాలని సహకార ఉద్యోగుల ధర్నా



**కామవరపుకోట, మేజర్ న్యూస్:** సహకార సంఘాల్లో పనిచేసే ఉద్యోగుల డిమా ండ్లు పరిష్క రించాలని కోరుతూ సోమవారం కామవ రపుకోట డీసీసీబీ బ్రాంచ్ వద్ద ఈ బ్రాంచ్ పరిధిలో ఉన్న సొసైటీ ఉద్యోగుల ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించారు. ఉద్యోగులు నల్ల రిబ్బన్లు ధరించి నిరసన వ్యక్తం చేశారు. తమ న్యాయమైన తొమ్మది డిమాండ్లను పరిష్కరించాలని. లేదంటే తమ నిరసన ఉధృతం చేస్తామన్నారు. జీవో 36 వెంటనే అమలు చేయాలని,ప్రతి ఐదు సంవత్సరాలకు వేతన సవరణ జరగాలని,సహకార ఉద్యోగులకు 62 ఏళ్లకు రిటైర్మెంట్ వయస్సు పెంచాలని,జీతాల డ్యూటీ పద్దులు రద్దు చేసి,డీసీసీబీ ప్రతి సంవత్సరం 6 శాతం డివిడెండ్ చెల్లించాలని, 2019 తర్వాత జాయిన్ అయిన ఉద్యోగులను పర్మినెంట్ చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఉద్యోగ సంఘాల జేఏసీ నాయకులు కేవీవీ సత్యనారాయణ,తనగాల వీరవెంకయ్య, మామిళ్ల శ్రీనివాసరావు,సిబ్బంది పాల్గొన్నారు.

# చంపుతామని బెదిరిస్తున్నారు - రక్షణ కల్పించండి : ఆర్డీవోకి వినతి



**నరసాపురం,మేజర్ న్యూస్:** మండలంలోని సీతారామపురం సౌత్ గ్రామం, రాజులపాలెంలో నిషేధిత వాటర్ ట్యాంక్ ప్రభుత్వ పోరంబోకు స్థలంలో, ఓవర్ హెడ్ ట్యాంక్ కిందఅక్రమంగా నిర్మించిన సత్తెమ్మ గుడి ,అక్రమంగా ఏర్పాటుచేసిన శ్రీకృష్ణుడి విగ్రహాలను తొలగించాలని హైకోర్టు ఆదేశించింది. ఈ ఆదేశాలు వచ్చిన దగ్గర నుండి గ్రామానికి చెందిన కొంతమంది వ్యక్తులు తనను చంపుతానని బెదిరిస్తున్నట్లు చెరుకూరి సత్యవర ప్రసాదరాజు అనే వ్యక్తి ప్రజా సమస్యల పరిష్కార వేదికలో ఫిర్యాదు చేశారు. తరచూ ఈవ్యక్తులు తమకుటుంబ సభ్యులను భయాందోళనకు గురి చేస్తున్నారని,రక్షణ కల్పించాలని ఆర్డిఓ దాసిరాజుకు సోమవారం వినతి పత్రం అందజేశారు. ఈ విషయాన్ని మొగల్తూరు పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేయడంతో పాటు జిల్లా కలెక్టర్,నరసాపురం డిఎస్పిలకు కూడా ఫిర్యాదు చేసినట్లు వినతి పత్రంలో పేర్కొన్నారు. హైకోర్టు ఆదేశాలను అనుసరించి ఆలయం విషయంలో తొందరగా నిర్ణయం తీసుకుంటే సమస్య సద్దుమణిగే అవకాశం ఉన్నదని ఆయన పేర్కొన్నారు. గత నెల 25న అక్రమ కట్టడాలను కూల్చివేయాలని హైకోర్టు ఆదేశించినట్లు ఆయన ఆర్డీవోకు వివరించారు. ఆ వ్యక్తులు తమ ఇంటి తినంగా వచ్చి తనను బెదిరిస్తున్నట్లు వీడియో రికార్డింగ్ కూడా ఉన్నతాధికారులకుఅందజేశానని ఆర్డీవోకి ఇచ్చిన ఫిర్యాదులో పేర్కొన్నారు. అక్రమంగా నిర్మించిన సత్తెమ్మ గుడిని కూల్చివేయడానికి శ్రీకృష్ణ విగ్రహం,శివ విగ్రహాలను తొలగించడానికి డబ్ల్యూ.పి.నెం.30019/2024 లో కూల్చివేత ఉత్తర్వులు పొందాను. అంతేకాకుండా, పశ్చిమ గోదావరి జిల్లా కలెక్టర్ కూడా కూల్చివేత ఉత్తర్వులు జారీ చేశారు. అధికారులు చేస్తున్న అనవసర జాప్యం కారణంగా,సంఘ విద్రోహ శక్తులు ఈ జాప్యాన్ని ఆసరాగా చేసుకుని,కేసు ఉపసంహరించుకోకపోతే తీవ్ర పరిణామాలు ఉంటాయని నన్ను ,నా కుటుంబ సభ్యులను బెదిరించడం ప్రారంభించారని పిర్యాదులో పేర్కొన్నారు. సంఘ విద్రోహ శక్తులు నాకు నా కుటుంబ సభ్యులకు బెదిరింపు ఫోన్ కాల్స్ చేస్తున్నారు. నేను హిందూ మతానికి చెందినవాడిని ఈ రిట్ పిటిషన్ దాఖలు చేయడంలో నాకు ఎటువంటి వ్యక్తిగత అజెండా లేదు, కేవలం చట్టాన్ని కాపాడటానికి,సంఘ విద్రోహ శక్తులు నన్ను చంపుతామని బహిరంగంగా బెదిరిస్తూ వీడియోలు విడుదల చేసి వాటిని ప్రచారం చేశారు. సంఘ విద్రోహ శక్తుల చేతిలో నా ప్రాణానికి నా కుటుంబ సభ్యుల ప్రాణాలకు తీవ్ర ముప్పు ఉందని నేను ఆందోళన చెందుతున్నాను. నాకు గానీ, నా కుటుంబ సభ్యులకు గానీ ఏదైనా హాని జరిగితే,జిల్లా కలెక్టర్ ఆంధ్రప్రదేశ్ హైకోర్టు ఉత్తర్వుల అమలులో జాప్యంచేసిన అధికారులే పూర్తి బాధ్యత వహించాల్సి ఉంటుందని పేర్కొన్నారు.

# ప్రధాని, చంద్రబాబు,పవన్ చిత్రపటాలకు దివ్యాంగులచే పాలాభిషేకం




**నరసాపురం, మేజర్ న్యూస్:** నియోజవర్గంలోని మదర్ థెరిసా దివ్యాంగుల సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో, వలందర్ రేవు వద్ద దివ్యాంగులకు కూటమి ప్రభుత్వం ప్రకటించిన ఇంద్రధనస్సు (7 వరాలు) పథకాలు అమలులోకి తీసుకువచ్చిన సందర్భంగా, ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ, ముఖ్యమంత్రి నారాచంద్రబాబు నాయుడు,డిప్యూటీ ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ కు పాలాభిషేకం చేశారు. సోమవారం జరిగినఈ కార్యక్రమంలో ప్రభుత్వ విప్‌బొమ్మిడి నాయకర్ పాల్గొని,ఎన్‌డిఏ ప్రభుత్వం దివ్యాంగుల సంక్షేమానికి తీసుకుంటున్న చర్యలు,ప్రత్యేకంగా దివ్యాంగులకు అందిస్తున్న ఇంద్రధనస్సు (7వరాలు) పథకాలను వివరించారు.ప్రభుత్వం ఎల్లప్పుడూ దివ్యాంగుల పక్షానే నిలుస్తుందని పేర్కొంటూ, వారికి ధైర్యం భరోసా కల్పించారు. ఈ కార్యక్రమంలో జనసేన పట్టణ అధ్యక్షులు కోటిపల్లి వెంకటేశ్వరరావు, జిల్లా మత్స్యకార అధ్యక్షులు మైల వసంతరావు, వలవల నాని, వాతాడి కనకరాజు, దేసినీడి గంగాధర్ నియోజవర్గ జనసేన టిడిపి బిజెపి నాయకులు జన సైనికులు వీర మహిళలు తదితరులు పాల్గొన్నారు.

# రహదారుల విస్తరణ పనులకు అత్యధిక ప్రాధాన్యత






**- ఎమ్మెల్యే బడేటి చంటి వెల్లడి**

**ఏలూరు,మేజర్ న్యూస్ :** అభివృద్ధి యజ్ఞంలో భాగంగానే అవసరమైన ప్రాంతాల్లో రహదారుల విస్తరణ పనులకు అత్యధిక ప్రాధాన్యత నిస్తున్నామని ఎమ్మెల్యే బడేటి చంటి స్పష్టం చేశారు. ఇదేలక్ష్యంతో భవిష్యత్తులో మరిన్ని రహదారుల నిర్మాణానికి దశలవారీగా చర్యలు చేపట్టనున్నట్లు ఆయన పేర్కొన్నారు. ఏలూరు అసెంబ్లీ నియోజకవర్గంలో రహదారుల అభివృద్ధి పనులను ఎమ్మెల్యే బడేటి చంటి పరుగులు పెట్టిస్తున్నారు. దీనిలో భాగంగానే నిత్యం రద్దీగా ఉండే స్థానిక తంగెళ్ళమూడి నుండి జంగారెడ్డిగూడెం వైపు వెళ్ళే రోడ్డుతో పాటూ,చింతలపూడి వైపు వెళ్ళే రోడ్డు విస్తరణా పనులు చివరిదశకు చేరుకున్నాయి. సోమవారం ఉదయం రోడ్డు విస్తరణా పనులను పరిశీలించిన ఆయనఅనంతరం ఆ ప్రాంతంలోని దుకాణ యజమానులతో స్వయంగా మాట్లాడారు.వాహనాల రాకపోకలకు అంతరాయం కలగకుండా వాహనాలు పార్కింగ్ చేసేలా జాగ్రత్తలు పాటించాలని సూచించారు. ఇదేక్రమంలో తంగెళ్ళమూడి రోడ్డును నాలుగు లైన్ల రహదారిగా అభివృద్ధి చేస్తున్నామన్నారు. ఎన్‌క్యాప్ నిధులు కోటి 10లక్షల రూపాయలు,కార్పొరేషన్ జనరల్ ఫండ్స్ 24లక్షల రూపాయలు మొత్తం కలిసి కోటి 34లక్షల రూపాయలతో ఈ రోడ్డు విస్తరణ పనులు చేపట్టామన్నారు.ఎండ్ టూ ఎండ్ రోడ్డే లక్ష్యంగా అన్నిప్రాంతాల్లోనూ ఇదే విధానాన్ని అవలంభించనున్నామన్న ఆయన తద్వారా వాహనదారులకు ట్రాఫిక్ కష్టాలు తీరనున్నాయని వెల్లడించారు. ఇదేక్రమంలో ఇక్కడి దుకాణ యజమానులు పార్కింగ్ విషయంలో నిర్లక్ష్యంగా వ్యవహరిస్తే తగిన మూల్యం చెల్లించుకోవాల్సి వస్తుందని హెచ్చరించారు. ముఖ్యంగా లారీలను రోడ్డు పక్కన నిలిపితే కఠిన చర్యలు తీసుకుంటామని, ఈ విషయంలో లారీ యజమానులు కూడా సహకరించాలని ఆయన సూచించారు.

ఆయన వెంట ఈడా చైర్మన్ పెద్దిబోయిన శివప్రసాద్, ఎఎంసి చైర్మన్ మామిళ్ళపల్లి పార్థసారధి, కో ఆప్షన్ సభ్యులు ఎస్సెమ్మార్ పెదబాబు, చోడే వెంకటరత్నం,డిప్యూటీ మేయర్ వందనాల శ్రీనివాస్, కార్పొరేటర్ దేవరకొండ శ్రీనివాస్, క్లస్టర్ ఇంచార్జ్ రెడ్డి నాగరాజు ,డివిజన్ ఇన్చార్జి నెరుసు గంగరాజు, లంకలపల్లి ప్రసాద్, తెలుగుదేశం పార్టీ నాయకులు ఇసుకపల్లి తాతారావు, వేముల రంగమ్మ ఆర్నేపల్లి తిరుపతి, అమరావతి అశోక్, మంచెం మైబాబు, బుగ్గల నాగేశ్వరరావు తదితరులు ఉన్నారు.

# 7 ఏళ్లుగా నెలకు రూ.6వేలుతోనే పని..!

**- న్యాయమైన వేతనం కోసం ఆయాల డిమాండ్**




**పెనుగొండ,మేజర్ న్యూస్ :**పెనుగొండ మండలంలోని 62 ప్రభుత్వ పాఠశాలల్లో పనిచేస్తున్న ఆయాలు (పారిశుద్ధ్య కార్మికులు) గత 7 సంవత్సరాలుగా కేవలం రూ.6వేలు వేతనంతో రోజుకు 4 సార్లు టాయిలెట్లు, బాత్‌రూమ్‌లు శుభ్రం చేస్తూనే ఉన్నారు. అయినా ఉదయం 8 నుంచి సాయంత్రం 5 వరకు పాఠశాలలోనే ఉంచి, చీపుర్లు స్వంత డబ్బులతో కొనమని, పిల్లలు చూడటం, రికార్డులు మోయటం,తాళాలు తెరవడం-మూయడం,సెలవుల్లో కూడా ఒంటరిగా వచ్చి శుభ్రం చేయమని టీచర్లు బలవంతం చేస్తున్నారని సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు ఎస్.వెంకటేశ్వరరావు అన్నారు. ఆయాల సంఘం (సిఐటియు అనుబంధం) తహశీల్దార్ అనిత కుమారికి,ఎంఈవో సుభాకర్ కు వినతిపత్రం సమర్పించింది.సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు ఎస్. వెంకటేశ్వరరావు, వ్యవసాయ కార్మిక సంఘం నాయకులు ఎస్.కె.పాదుషా పాల్గొన్నారు.ఆయాల ప్రధాన డిమాండ్లు అయిన కనీస వేతనం రూ.26వేలు చెల్లించాలి.సంబంధం లేని పనులు (అటెండర్,తాళాలు, పూర్తి రోజు ఉండటం) రద్దు చేయాలి.2 జతల యూనిఫాం, పీఎఫ్, ఈఎస్ఐ అమలు చేయాలి.ప్రతి నెల 5వ తేదీలోపు వేతనం, 2 నెలల బకాయిలు వెంటనే చెల్లించాలి.స్పందన లేకపోతే త్వరలోనే మండల,జిల్లా స్థాయిలో నిరసన కార్యక్రమాలు చేపడతామని ఆయాల సంఘం హెచ్చరించింది. ఈ కార్యక్రమంలో వి అరుణ, వై దుర్గ, ఎన్ ఏసమ్మ, యు మేరీ, బళ్ళ మంగారత్నం, ఎం నరసమ్మ, కే రత్నం, కే కోమల కుమారి తదితరులు పాల్గొన్నారు.

# పీజీఆర్ఎస్‌తో ప్రజా సమస్యల పరిష్కారం



**కామవరపుకోట:**ప్రజా సమస్యల పరిష్కార వేదిక (పీజీఆర్ఎస్)ను మండల ప్రజలు సద్వినియోగించుకుని తమ సమస్యలు పరిష్కరించుకోవాలని ఎంపీడీవో బి. శ్రీనివాసులు తెలిపారు. సోమవారం ఉదయం మండల పరిషత్ కార్యాలయ కాన్ఫరెన్స్ హాలులో పీజీఆర్ఎస్ కార్యక్రమం జరిగింది. మండల సర్వే నిమిత్తం ఒక ఫిర్యాదు అందిందని ఎంపీడీవో తెలిపారు. కార్యక్రమంలో పలువురు అధికారులు పాల్గొన్నారు.

# పారిజాత గిరి శ్రీనివాసునికి బ్రహ్మ కమలములతో అర్చన



**జంగారెడ్డిగూడెం,మేజర్ న్యూస్:** గోకుల తిరుమల పారిజాత గిరి శ్రీ వేంకటేశ్వర స్వామి వారి దేవ స్థానంలో జంగారెడ్డిగూడెం పట్టణానికి చెందిన (సౌజన్య) కరటూరి వెంకట సుబ్బారావు సుజాత దంపతుల గృహంలో ప్రత్యేక శ్రద్ధతో పెంచిన బ్రహ్మ కమలముల మొక్క నుండి పుష్పించిన 108బ్రహ్మ కమల ములతో శ్రీ వేంకటేశ్వర స్వామి వారికి అష్టోత్తర శతనామార్చనపూజ కార్యక్రమాన్ని ఆలయ అర్చకులు నల్లూరు రవికుమార్ ఆచార్యులు,రిషికేష్, రాఘవా చార్యులు ఆధ్వర్యంలో నిర్వహించి నట్టుగా కార్యనిర్వాహణాది కారి కలగర శ్రీనివాస్ తెలియజేశారు. హిమాలయాలలో పెరిగే బ్రహ్మ కమలములు మన ప్రాంతంలో అరుదుగా లభిస్తాయని 108 పుష్పములు ఈ ప్రాంతంలో లభించటం విశేషమని అర్చకులు తెలియజేశారు.

# సమస్యల పరిష్కారం కోరుతూ సహకార సంఘ ఉద్యోగుల ధర్నా



**నర్సాపురం,మేజర్‌న్యూస్ :** రాష్ట్ర వ్యవసాయ సహకార సంఘాల ఉద్యోగుల యూనియన్ ఐక్యవేదిక ఆధ్వర్యంలో స్థానిక జిల్లా సహకార బ్యాంకు వద్ద సహకార ఉద్యోగులు ధర్నా నిర్వహించారు. సోమవారం జరిగినఈ కార్యక్రమంసందర్భంగా సహకార ఉద్యోగుల దీర్ఘకాలిక సమస్యలు పరిష్కరించాలని, జీవో నెంబర్ 36 ను వెంటనే అమలు చేయాలని, 2019– 2024 వేతన సవరణ వెంటనే చేయాలని, గ్రాడ్యుటి యాక్టు ప్రకారం అమలు చేయాలని, ఉద్యోగుల రిటైర్మెంట్ వయసు 62 సంవత్సరాల పెంచాలని, 2019 తర్వాత ఉద్యోగంలో చేరిన వారిని పర్మినెంట్ చేయాలని, సొసైటీ లాభనష్టాలతో సంబంధం లేకుండా జీతాలు ఇవ్వాలని, సంఘాలకు షేరు ధనంపై ఇవ్వాల్సిన ఆరు శాతం డివిడెంట్, వడ్డీ చెల్లించాలని, డ్యూటీలలో పెట్టిన జీతాలను రద్దు చేయాలని నినాదాలు చేశారు.అనంతరం సమస్యలతో కూడిన వినతి పత్రాన్ని జిల్లా సహకార బ్యాంకు బ్రాంచ్ మేనేజర్ పి.బి శ్రీవాణికి సమర్పించారు. ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా కార్యదర్శి ముచ్చర్ల త్రిమూర్తులు, జిల్లా ఉపాధ్యక్షులు తెలగం శెట్టి సత్యనారాయణ వ్యవసాయ కార్మికంగా జిల్లా ఉపాధ్యక్షులు కవురు పెద్దరాజు మద్దతు తెలియజేస్తూ ఉద్యోగుల సమస్యలను తక్షణం ప్రభుత్వం పరిష్కరించాలని కనీస వేతనం 26వేలను అమలు చేయాలని ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో సహకార సంఘ ఉద్యోగుల నాయకులు కొయ ఏసుప్రభు, అడపా నాగరాజు, మేడిది శ్రీనివాసు,దొడ్డా లక్ష్మణరావు పులకండం మాధవరావు, ముదునూరి సత్యనారాయణ రాజు, దాసరి శ్రీనివాస్,కొప్పినీడి వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

# ముగిసిన జిల్లా స్థాయి బాలల చదరంగ పోటీలు



**జంగారెడ్డిగూడెం,మేజర్ న్యూస్:** జంగారెడ్డిగూడెంలోని శ్రీ హంస చెస్ అకాడమీ వారి ఆధ్వర్యంలో మమత మల్టీ స్పెషాలిటీ వారి సౌజన్యంతో ఇండియన్ డిజిటల్ స్కూల్ నందు ఆదివారం జరిగిన అండర్ 15 జిల్లాస్థాయి చిల్డ్రన్ చెస్ టోర్నమెంట్ జరగగా అందులో జిల్లా స్థాయిలో అండర్ 15 కేటగిరి బాల బాలికలు సుమారు 170 మంది పాల్గొన్నారు. టోర్నమెంట్ నకు చీఫ్ గెస్ట్‌గా స్థానిక ఏఎస్ పి సుస్మిత రామనాథన్, మమత హాస్పిటల్ డాక్టర్ రామాంజీ నాయక్, ఇండియన్ డిజిటల్ స్కూల్ ప్రిన్సిపాల్ సోమరాజు ముఖ్య అతిథిలుగా పాల్గొని బాలలను ఉద్దేశించి ప్రసంగించారు. మొత్తం ఆరు రౌండ్లు జరిగిన ఈ టోర్నమెంట్లో మొదటి స్థానం పి సుచిత్ర క్రిస్టీ (6 పాయింట్లు) ద్వితీయ స్థానం వి బాల శ్రీకార్తిక్ (5.5 పాయింట్లు) తృతీయ స్థానం ఎం కుషాంక్ శ్రీ విశ్వ (5.5 పాయింట్లు) సాధించారని.

వివిధ క్యాటగిరిలలో మొత్తం 39 నగదు బహుమతులు, 59 పతకాలు ఇచ్చారని అంతేకాకుండా టోర్నమెంట్లో పార్టిసిపేట్ చేసిన ప్రతి ఒక్కరికి పార్టిసిపేషన్ మెడల్, సర్టిఫికెట్ ఇచ్చారని టోర్నమెంట్ చీఫ్ ఆర్బిటర్ పి కిరణ్ కుమార్ తెలిపారు. ఈ టోర్నమెంట్ ఇంతటి ఘన విజయం సాధించడానికి సహాయ సహకారాలు అందించిన మమత హాస్పిటల్ యాజమాన్యం, ఇండియన్ డిజిటల్ స్కూల్ యాజమాన్యం వారికి టోర్నమెంట్ డైరెక్టర్ కన్నా సూర్య నాగేశ్వరరావు కృతజ్ఞతలు తెలిపారు.

# మన గ్రామాన్ని మనమే శుభ్రపరచుకుందాం

**మండవల్లి / కైకలూరు,మేజర్ న్యూస్,** ఎవరో వస్తారని ,గ్రామాన్ని బాగు చేస్తారు అని ఎదురు చూడక గ్రామస్తులంతా చేయి,చేయి కలపి రహదారికి ఇబ్బందిగా ఉన్న ముళ్ళకంపలను తొలగించారు. సింగనపూడి పంచాయతీ పరిధిలో సింగనపూడి నుండి మండవల్లి వెళ్ళే ప్రధాన రహదారి రెండు వైపులా పెరిగిన ముళ్ల కంప వలన ప్రయాణికులు, గ్రామస్తులుతీవ్ర ఇబ్బందులు పడుతున్నారు.

వీటిని తొలగించమని ఎన్ని సార్లు పంచాయతీ అధికారులకు విన్నవించుకున్నపట్టకి స్పందించిన పాపాన పోలేదు.దీంతో మన గ్రామాన్ని మనమే శుభ్రం చేసుకోవాలనే ఉద్దేశంతో గ్రామంలోని యువకులు లక్ష్మిరెడ్డి,గోపిశెట్టి రవి అద్వర్యంలో పెద్దిరెడ్డి బాచి,గొండా బత్తుల కామశ్వేరావు, కిషోర్,భాస్కర్ రావు,బాలకృష్ణ తధితరులు కలిసి సోమవరం శ్రమదానం చేసి కంపలను తొలగించారు. ఒకరిపై



ఆధారపడకుండా మన గ్రామాన్ని ,మనమే అభివృద్ధి చేసుకోవాలని పలువు రికి ఆదర్శంగా సింగనపూడి గ్రామస్తులు నిలిచారు.

# పనులు త్వరితగతిన పూర్తి చేయాలి : ఎంపీపీ మైలాబత్తుల సోనీ




**నరసాపురం రూరల్, మేజర్ న్యూస్:** మండల పరిషత్ సాధారణ నిధులతో వివిధ గ్రామాలలో చేపడుతున్న అభివృద్ధి పనులను త్వరితగతిన పూర్తి చేయాలని ఎంపీపీ మైలాబత్తుల సోనీ అన్నారు. సోమవారం స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో జరిగిన సాధారణ సమావేశానికి ఎంపీపీ అధ్యక్షత వహించి మాట్లాడారు. ఈ సందర్భంగా నరసాపురం మున్సిపాలిటీ పరిధిలోని మురుగునీరు పంట కాలువలో కి కలువకుండా చూడాలని జెడ్పిటిసి బొక్కా రాధాకృష్ణ, వైస్ ఎంపీపీ ఉంగరాల రమేష్ నాయుడు అన్నారు. జడ్పిటిసి, వైస్ ఎంపీపీ లు మాట్లాడుతూ పంట కాలువ నీటినే గ్రామీణ ప్రజలు మంచినీటి గా సేవిస్తున్నందున తక్షణమే సంబంధిత శాఖాధికారులు చర్యలు తీసుకోవాలని కోరారు. ఇరిగేషన్ ఏఈ ఆర్ శ్రీనివాసరావు ఇచ్చిన వివరణకు వారు సంతృప్తి చెందలేదు. గత సమావేశంలోనూ ఇదే మాదిరిగా సమాధానం ఇచ్చారని ఫలితం శూన్యం అన్నారు. వాటర్ డిస్ట్రిబ్యూటరీ కమిటీ జిల్లా ఉపాధ్యక్షులు గుబ్బల మార్రాజు కల్పించుకుని తమ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి ఎంతో కాలం కాలేదని వివరణ ఇచ్చేందుకు ప్రయత్నించగా జడ్పిటిసి, వైస్ ఎంపీపీలు అభ్యంతరం చెప్పారు. ఏపీఎం జక్కంపూడి నాగభూషణం నాయుడు మాట్లాడుతూ స్వయం సహాయక సంఘాలకు 40 కోట్లు రుణాలు ఇవ్వాలన్నది లక్ష్యంగా ఇప్పటికే రూ.25 కోట్లు రుణాలు అందించామన్నారు. పిఆర్, ఆర్డబ్ల్యూఎస్ ఏఈ నాగేశ్వరరావు, లోకేష్, ఎంఈఓ, ఏవోలు పుష్పరాజ్యం, జోషీలా తదితర అధికారులు తమ శాఖలకు చెందిన వివరాలను వెల్లడించారు. సమావేశంలో సర్పంచులు బందెల భారతి, గొట్టుముక్కల సుజాత, ఎంపీటీసీలు ఇంజేటి మేరీ రత్నం,నక్క లక్ష్మీనారాయణ, సత్యనారాయణ, కోలపర్తి రామకృష్ణ తదితర సభ్యులు అడిగిన ప్రశ్నలకు సంబంధిత శాఖల అధికారులు బదులిచ్చారు. ఈ సమావేశంలో ఎంపీడీవో ఎం.ఎన్.రెడ్డి, మండల పరిషత్ పర్యవేక్షకుడు వి కే వీరభద్రరావు, డిప్యూటీ ఎంపీడీవో నాగేంద్రబాబు పలువురు ఎంపీటీసీలు మండల స్థాయి అధికారులు గ్రామ కార్యదర్శులు తదితరులు ఉన్నారు.

# పొదలాడలో డ్రైనేజీ సమస్య పరిష్కరించాలి



**ఇరగవరం మేజర్ న్యూస్:** మండలంలోని పొదలాడ గ్రామంలో డ్రైనేజీ సమస్యను పరిష్కరించాలని ప్రజలు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సోమవారం స్పందన కార్యక్రమంలో ఇరగవరం మండల పరిషత్ అభివృద్ధి అధికారి ఏ.శ్రీనివాస్‌కు ఫిర్యాదు చేశారు.గ్రామంలో డ్రైన్లు లేక ఇబ్బంది పడుతున్నామని, వాడకం నీళ్లు గుంటలలో ఉండుటవలన ఈగలు, దోమలు విజ్రూంబిస్తున్నయని వాపోయారు. దీనవలన ప్రజలు అనారోగ్యాలకు గురవుతున్నామని తెలిపారు. ఊళ్లోనికి వెళ్లే రోడ్డు పాడైపోవడం వల్ల ప్రమాదాలకు నిలయంగా మారాయన్నారు.వాటి నివారణ కోసం గోతులను పూడ్చాలని కోరారు. గ్రామంలో మంచినీటి కొరత ఎక్కువగా ఉన్నందున ఒక వాటర్ ట్యాంక సరిపోక అందరికీ మంచినీళ్లు అందడం లేదని తెలిపారు. అధికారులు దీనిపై స్పందించి ట్యాంకు పరిమాణం పెంచాలని డిమాండ్ చేశారు.గ్రామంలో ప్రజలు సమస్యలతో ఉన్నారని వాటిని తెలుసుకోవడానికి అధికారులు గ్రామంలో పర్యటించాలని వారు ఎండిఓ విజ్ఞప్తి చేశారు.ఈ కార్యక్రమం లో దంపనబోయిన కనికేశ్వరరావు, కొప్పిశెట్టి రామకృష్ణ,దంపనబోయిన విజయ లక్ష్మి,కె. అరుణ కుమారి తదితరులు పాల్గొన్నారు.

# ప్రమాద బీమా చెక్కు అందజేసిన టిడిపి నేత రామరాజు



**నరసాపురం,మేజర్ న్యూస్:** పట్టణం లోని 31వ వార్డుకు చెందిన కొండేటి జాన్ ఇటీవల ప్రమాదంలో మృతిచెందిన ఘటనపై తెలుగు దేశం పార్టీ తరఫున సానుభూతి తెలుపుతూ బాధిత కుటుంబానికి అండగా నిలుస్తూ రూ.5 లక్షల ప్రమాద భీమా చెక్కును ఆయన సతీమణి కొండేటి కళ్యాణికి నియోజకవర్గ టిడిపి ఇంచార్జ్ పొత్తూరి రామరాజు సోమవారం అందజేశారు. ఈ సందర్భంగా రామరాజు మాట్లాడుతూ 'తెలుగు దేశం పార్టీ ప్రజల కోసం, కార్యకర్తల కోసం పనిచేసే పార్టీ అని నిరూపించుకుంది. నారా చంద్రబాబు నాయుడు నాయకత్వం, నారా లోకేష్ బాబు పారదర్శకత ఈ రెండూ ప్రజా సేవకు ప్రతీకలు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర మత్స్యకారుల అభివృద్ధి సంస్థ కార్పొరేషన్ చైర్మన్ కొల్లు పెద్దిరాజు, రాష్ట్ర అగ్నికుల క్షత్రియ సాధికార కమిటీ కన్వీనర్ కొప్పాడ రవీంద్రనాథ్ ఠాగూర్, కాపు కార్పొరేషన్ డైరెక్టర్–31వ వార్డు కౌన్సిలర్ పాలూరి నరసింహారావు 31వ వార్డు టిడిపి అధ్యక్షులు పాలూరి విఘ్నేశ్వర ప్రసాద్, నియోజకవర్గ తెలుగు యువత అధ్యక్షులు నాగిడి రాంబాబు, టిడిపి కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

# మాధవాయిపాలెం ఫెర్రీలో పంటును పరిశీలించిన ఎంపీడీవో



**నర్సాపురం రూరల్, మేజర్ న్యూస్:** నరసాపురం, సఖినేటి పల్లి మధ్య వశిష్ట గోదా వరిలో రాక పోకలు కొనసాగిస్తున్న పంటును ఎంపీడీవో నాసరు రెడ్డి సోమ వారం పరిశీలించారు. ఈ సందర్భంగా పంటు ఫిట్నెస్, లైఫ్ జాకెట్లు,ఇంజన్,భద్రత తదితర అంశాలను ఆయన పరిశీలించారు. ప్రయాణికుల కు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా జాగ్రత్తలు వహించాలని నిర్వాహకులకు ఎంపీడీవో సూచించారు.

# నిరుపేద దళిత వ్యక్తికి యాదవ సంఘం చే రూ.1.10 లక్షలు మోటార్ సైకిల్ వితరణ



**జీలుగుమిల్లి,మేజర్ న్యూస్ :** పాల వ్యాపారం చేస్తున్న వ్యక్తి మోటార్ సైకిల్ కాలిపోవడంతో తెలుగుదేశం పార్టీ యాదవ సంఘం నాయకులు నూతన గ్లామర్ మోటర్ సైకిల్ బహుకరించారు. టీ నర్సాపురం మండలం బండి వారి గూడెం పంచాయతీ సీతంపేట గ్రామంలో పాల వ్యాపారం చేస్తున్న పాలడుగుల బాబురావు మోటార్ సైకిల్ ఇటీవల షార్ట్ సర్క్యూట్ తో కాలిపోయింది. విషయం తెలుసుకున్న యాదవ సంఘం నాయకులు అతని ఆర్థిక పరిస్థితిని గమనించి లక్ష పదివేల రూపాయలతో నూతన గ్లామర్ మోటర్ సైకిల్ ను సోమవారం పోలవరం నియోజకవర్గం యాదవ సంఘం అధ్యక్షులు నాలి శ్రీనివాస్ చేతుల మీదుగా బాధితుడు పాలడుగుల బాబురావుకు అందజేశారు. ఈ సందర్భంగా గ్రామంలో కేక్ కట్ చేసి బాణాసంచా కాలుస్తూ నూతన మోటార్ సైకిల్ ను బాధితుడికి అందించారు. ఈ సందర్భంగా పోలవరం నియోజకవర్గం యాదవ సంఘం అధ్యక్షులు నాలి శ్రీనివాస్ మాట్లాడుతూ ఆపదలో ఉన్న వారికి యాదవ సంఘం అండగా నిలుస్తుందని తెలిపారు. అలాగే కష్టాల్లో ఉన్నవారికి తన సహాయాన్ని అందిస్తానని ఏలూరు ఎంపీ పుట్ట మహేష్ కుమార్ యాదవ్ వారి సహకారంతో ఆపదలో ఉన్న బాధితులకు సహాయం చేస్తున్నట్లు పేర్కొన్నారు. మోటర్ సైకిల్ కాలిపోయిన బాధితుడు కష్టాన్ని గుర్తించి స్పందించిన యాదవ సంఘం పెద్దలకు సభ్యులు నాయకులకు నాలి శ్రీనివాస్ కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా బాధితుడు పాలడుగుల బాబురావు మాట్లాడుతూ తన పరిస్థితిని గుర్తించి తనకు మోటార్ సైకిల్ ను కొనిచ్చిన యాదవ సంఘం ప్రతినిధులకు జీవితాంతం రుణపడి ఉంటానని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పోలవరం నియోజకవర్గం యాదవ సంఘం నెంబర్ కూరాకుల రవి యాదవ్, సీతంపేట యాదవ సంఘం అధ్యక్షులు బుసపోయిన జగదీష్, ఉపాధ్యక్షులు కూరాకుల రామారావు, పెద్దగాల్ల పాకిరం వీర్రాజు, యాదవ సంఘం నాయకులు గ్రామస్తులు పాల్గొన్నారు.

## తహసిల్దార్ కార్యాలయంలో గ్రీవెన్స్ డే



కుక్కునూర్,మేజర్ న్యూస్ : జిల్లా అధికారుల ఆదేశాల ప్రకారం ప్రతి సోమవారం మండల స్థాయి అధికారుల సమక్షంలో తహసిల్దార్ కార్యాలయంలో గ్రీవెన్స్ డే కార్యక్రమం నిర్వహించడం జరుగుతుంది. ఈ సందర్భంగా తాసిల్దారు రమేష్ బాబు మాట్లాడుతూ ప్రతి సోమవారం అన్ని శాఖల మండల స్థాయి అధికారులతో పిజిఆర్ఎస్ నిర్వహిస్తున్నామని మండల ప్రజలుఈ కార్యక్రమంలో వారి వారి సమస్యలపై దరఖాస్తులు చేసుకోవచ్చని వారన్నారు ఈ కార్యక్రమంలో డిప్యూటీ ఎంపీడీవో షరీఫ్ ఏ ఈ వీరస్వామి ఏపీవో మాధవరావు ఏపీఎం భానుమతి ఐసిడిఎస్ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## సిఐటియు మహా సభలు జయప్రదం చేయాలి



**యలమంచిలి,మేజర్ న్యూస్:** జనవరి 4వ తేదీన విశాఖపట్నంలో సిఐటియు మహాసభల సందర్భంగా జరుగుతున్న బహిరంగ సభను జయప్రదం చేయాలని కోరుతూ సిఐటియు ఆధ్వర్యంలో సోమవారం మండలంలోని దొడ్డిపట్ల, ఇలపకుర్రు, మేడపాడు, మట్లపాలెం, ఏనుగువానిలంక తదితర గ్రామాల్లో ప్రచారం నిర్వహించారు, ఈ సందర్భంగా సిఐటియు మండల కార్యదర్శి దేవ సుధాకర్ మాట్లాడుతూ.. విశాఖపట్నంలో మొదటిసారి జరుగుతున్న సిఐటియు జాతీయ మహాసభలకు దేశ నలుమూలల నుండి లక్షలాదిమంది తో జరిగే బహిరంగ సభలో కార్మికులు కర్షకులు అన్ని వర్గాల ప్రజలకు పాల్గొని జయప్రదం చేయాలని కోరారు.

## న్యాయమైన డిమాండ్‌లు పరిష్కరించాలి



**కలిదిండి /కైకలూరు, మేజర్ న్యూస్,** కృష్ణాజిల్లా సహకార కేంద్రం బ్యాంక్ వద్ద ఆందోళన చేశారు. కలిదిండి వ్యవసాయ సహకార సంఘాల ఉద్యోగులు తమ డిమాండ్స్ ను పరిగణలోకి తీసుకోవాలని, నిరసన చేపట్టారు. జీవో నెంబర్ 36 వెంటనే అమలుపరచి 2019, 2024 లో పెండింగ్లో ఉన్న వేతన సవరణలు చేసి అప్పటివరకు మధ్యంతర వృత్తి ఇవ్వాలని, గ్రాట్యూటీ చట్టాన్ని అమలుపరచి, చట్ట ప్రకారం గ్రాట్యూటి చెల్లింపు చేయాలని డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సహకార సంఘాల్లో పనిచేసే ఉద్యోగులకు కూడా ప్రభుత్వ ఉద్యోగులకు అమలయ్యే రిటైర్మెంట్ వయస్సు 62 సంవత్సరాలకు పెంచాలని, ఉద్యోగులకు 5 లక్షలు ఆరోగ్య బీమా కల్పించి, సర్వీసులో మరణిస్తే 20 లక్షలు ఇన్సూరెన్స్ కల్పించాలని కోరారు. 20 19 తరువాత ఉద్యోగులందరినీ పర్మినెంట్ చేయాలని డిమాండ్ చేశారు. మా ఉద్యోగుల న్యాయమైన కోరికలను పరిష్కరించాలని విన్నవించుకున్నారు.

# ఇంటర్నేషనల్ టాలెంట్ సెర్చ్‌లో 310 మంది శ్రీ చైతన్య విద్యార్థులు ఎంపిక



**జంగారెడ్డిగూడెం,మేజర్‌న్యూస్:** స్థానిక శ్రీ చైతన్య విద్యాసంస్థల యందు నిర్వహించిన ఇంటర్నేషనల్ టాలెంట్ సెర్చ్ ఒలింపియాడ్ పరీక్షలలో విద్యార్థులు ఏ.టి.ఎస్.ఓ.విభాగంలో 22 మంది విద్యార్థులు ఈ.టి.ఎస్.ఓ. విభాగంలో 72 మంది విద్యార్థులు జి.టి.ఎస్.ఓ.విభాగంలో 48 మంది విద్యార్థులు ఎం.టి.ఎస్.ఓ విభాగంలో 101 మంది విద్యార్థులు ఎస్.టి.ఎస్ .ఓ.విభాగంలో 67 మంది అన్ని విభాగాలలో కలిపి 310 మంది విద్యార్థులు ఎంపిక అయ్యారు.వారు ప్రతిభను కనబరిచారు.ఈసందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు డి.శ్రీనివాస్ మాట్లాడుతూ అత్యుత్తమ ప్రతిభను కనబరిచిన విద్యార్థులను అభినందించారు. ముఖ్య అతిథులుగా ఏ.జి.యం.పార్థసారథి ,రీజినల్ ఇంచార్జ్ ఉదయ భాస్కర్,కోఆర్డినేటర్ వెంకటేశ్వరరావు,పాలొన్నారు.ఈ కార్యక్రమంలో ఏవో కే.శ్రీనివాస్,డీన్ అస్గర్ అలీ,సి బ్యాచ్ ఇంచార్జ్ శివ సుబ్రహ్మణ్యం,ఐ.ఎన్.టి. ఎస్.ఓ ఇంచార్జ్ టి.దుర్గారావు, ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు పాల్గొని విద్యార్థులను అభినందించారు.

## మెడికల్ కాలేజీల ప్రైవేటీకరణపై వైసిపి చే కోటి సంతకాల సేకరణ



**పోడూరు,మేజర్ న్యూస్:**మెడికల్ కాలేజీలను ప్రైవేటు కరణకు వ్యతిరేకంగా ఇంటి ఇంటికి వెళ్ళి కోటి సంతకాల సేకరణలో భాగంగా పోడూరు మండలం రావి పాడు గ్రామంలో వైసిపి చేనేత విభాగం జిల్లా అధ్యక్షులు వీరా మల్లికార్జునుడు, వైసిపి జిల్లా యువజన విభాగం ప్రదాన కార్యదర్శి దేవ రాజేష్ ఆధ్వర్యంలో సోమవారం నిర్వహించిన మెడికల్ కాలేజీలను ప్రైవేటు కరణకు వ్యతిరేకంగా ఇంటి ఇంటికి వెళ్ళి కోటి సంతకాల సేకరణ చేపట్టారు. ఈసందర్బంగా మల్లికార్జునుడు మాట్లాడుతూ ప్రైవేటీకరణ జరిగితేపేద విద్యార్థులకు వైద్య విద్య అందనంత దూరమవు తుందన్నారు.ఫీజులు భరించలేనంతగా పెరుగుతాయని ప్రజలకు నాణ్యమైన ఉచిత వైద్యం అందుబాటులో లేకుండా పోతుందన్నారు.లక్ష కోట్ల విలువచేసే ప్రజల ఆస్తుల ప్రైవేటు పరం అవుతాయని,ప్రైవేటు ఆస్పత్రులు ప్రజలను దోచుకునే అవకాశం ఏర్పడుతుందన్నారు.ఈ కార్యక్రమం లో గ్రామ వైసిపి అధ్యక్షులు వడ్డే సంజీవ్ కుమార్,బద్దా శరత్ కుమార్, నల్లి శ్రీను,జల్లి మురళీ కృష్ణ,బొంతు నరశింహారాజు, తదితరులు పాల్గొన్నారు.

## 8 మంది కోడిపందాల రాయుళ్ళ అరెస్ట్



**టి.నరసాపురం,మేజర్ న్యూస్ :** టి.నరసాపురం మండలం మర్రిగూడెం గ్రామ శివారులో అక్రమంగా జరుగుతున్న కోడిపందేలు,జూద కార్యకలాపాలపై రాబడిన సమాచారం నేపథ్యంలో సోమవారం సాయంత్రం టి.నరసాపురం ఎస్ఐ ఎం.జయబాబు ఆధ్వర్యంలో,వారి సిబ్బందితో కలిసి దాడి నిర్వహించి ఎనిమిది మంది వ్యక్తులను అరెస్ట్ చేశారు.వారి వద్ద రూ.9,100 నగదు,3కోడి పుంజులు, 2కోడి కత్తులు సీజ్ చేసి వారిపై కేసు నమోదు చేశారు.మండల పరిధిలో అక్రమంగా జూద కార్యకలాపాలు నిర్వహించినా లేదా వాటిలో పాల్గొన్నా, సంబంధిత వ్యక్తులపై చట్టపరమైన కఠిన చర్యలు తీసుకొని కేసులు నమోదు చేయబడుతుందని,ప్రజలు ఇలాంటి అక్రమ కార్యకలాపాలకు దూరంగా ఉండాలని ఎస్ఐ జయబాబు కోరారు,

## శ్రీ నగరేశ్వర,కన్యకా పరమేశ్వరి ఆలయ ప్రణాళిక పరిశీలించిన ఎమ్మెల్యే చంటి





**ఏలూరు,మేజర్ న్యూస్ :** అగ్రహారంలో చారిత్రాత్మక దేవాలయంగా విరాజిల్లుతోన్న శ్రీ నగరేశ్వర, కన్యకా పరమేశ్వరి అమ్మవారి ఆలయ పునర్నిర్మాణానికి శాసనసభ్యులు బడేటి రాధాకృష్ణయ్య (చంటి) చొరవతో ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఇటీవల దేవాదాయ సాముహిక ప్రయోజన నిధి నుండి రూ.2కోట్ల రూపాయలు నిధులు మంజూరు చేయడం తెలిసిన విషయమే, ఈ సందర్భంగా సోమవారం శాసనసభ్యులు బడేటి చంటి శ్రీ నగరేశ్వర, కన్యకా పరమేశ్వరి అమ్మవారి ఆలయ నందు సందర్శించి ఆలయ పునః నిర్మాణ ప్రణాళికలను పరిశీలించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఈడా చైర్మన్ పెద్దిబోయిన శివప్రసాద్,దేవాలయ ఈవో నాగబాబు,ఎండోమెంట్ స్తపతి సతీష్, ఎండోమెంట్ ఈఓ కుమార్,తుతా శ్రీనివాస్ ,వివిధ హొదాలలో ఉన్న ఆర్యవైశ్య సోదరులు తదితరులు పాల్గొన్నారు.

# పిజిఆర్ఎస్ అర్జీలకు నాణ్యమైన పరిష్కారం చూపాలి





**– నిర్దేశించిన గడువులోగా వారు సంతృప్తి చెందే విధంగా చేయాలి**

**– జాయింట్ కలెక్టర్ టి.రాహుల్ కుమార్ రెడ్డి**

**భీమవరం,మేజర్ న్యూస్:** కలెక్టరేట్ పి.జి.ఆర్.ఎస్ సమావేశ మందిరంలో జరిగిన ప్రజా సమస్యల పరిష్కార వేదికలో సోమవారం జాయింట్ కలెక్టర్ టి.రాహుల్ కుమార్ రెడ్డి తో పాటు డిఆర్ఓ బి.శివన్నారాయణ రెడ్డి, గ్రామ, వార్డు సచివాలయ అధికారి వై.దోసిరెడ్డి, డ్వామా పీడి డా.కెసిహెచ్ అప్పారావు, కలెక్టరేట్ పరిపాలన అధికారి వెంకటేశ్వర రావు జిల్లాలో వివిధ ప్రాంతాల నుండి వచ్చిన ప్రజల నుండి అర్జీలను స్వీకరించారు. ఈరోజు నిర్వహించిన పి జి ఆర్ ఎస్ సమావేశంలో వివిధ సమస్యల పరిష్కారానికై ప్రజలు మెత్తం 198 అర్జీలను సమర్పించడం జరిగింది.ఈ సందర్భంగా జాయింట్ కలెక్టర్ టి.రాహుల్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ ప్రజా సమస్యల పరిష్కారంపై ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సాధించిందన్నారు. ప్రజల నుంచి స్వీకరించిన అర్జీలపై అధికారులు ప్రత్యేక శ్రద్ధ వహించి నిర్ణీత గడువు లోపుగా నాణ్యమైన పరిష్కారం చూపాలన్నారు. – అర్జీలలో కొన్ని ఫిర్యాదులు – పెనుమంట్ర మండలం, నత్తరామేశ్వరం గ్రామానికి చెందిన వెలగల రత్నకుమారి అర్జీ సమర్పిస్తూ, తనకు 150 సెంట్లు భూమి ఉన్నదని, తాను విదేశాలలో ఉన్న సమయంలో సరిహద్దు వారు నా భూమిని ఆక్రమించుకున్నారని, నా పొలములో వ్యవసాయ పనులు జరగకుండా అడ్డుకుంటున్నారని, వారిపై చర్యలు తీసుకుని తన భూమిని ఇప్పించాలని ఫిర్యాదు చేశారు. అత్తిలి మండలం, ఈడూరు గ్రామం నుండి తలారి గంగమ్మ పిర్యాదు చేస్తూ, ప్రభుత్వం ఇచ్చిన ఇందిరమ్మ కాలనీలో గృహం నిర్మించుకుని నా భర్త నేను ఉంటున్నామని, ఇల్లు తప్ప మరి ఏఇతర ఆదాయము లేదని, ఇటీవల నాకు హార్ట్ సర్జరీ జరిగిదని, ఎటువంటి ప్రభుత్వ పథకము రావడం లేదని, ప్రభుత్వ పథకములకు అర్హత కలిగేలా చూడాలన్నారు.పాలకొల్లు మండలం, పూలపల్లి గ్రామం నుండి ఈద కీర్తన అర్జీ సమర్పిస్తూ, తన భర్త నా నుండి విడాకులు తీసుకున్నారని, నాకు 5,7 సంవత్సరములు ఇద్దరు ఆడ పిల్లలని, నా పిల్లలను నాతో మాట్లాడనివ్వకుండా నిర్బంధముచేసి, నాకు చెందిన ఆభరణాలు వస్తువులు తన దగ్గరే ఉంచుకుని ఇవ్వడం లేదని, వారిపై చర్యలు తీసుకుని తన బిడ్డలను తన వద్దకు పంపేలా చర్యలు తీసుకోవాలని ఫిర్యాదులో కోరారు.

పెంటపాడు మండలం, అల్లంపురం గ్రామానికి చెందిన పారిచర్ల మాధవి అర్జీ సమర్పిస్తూ, నాకు 48 సెంట్లు భూమి ఉన్నదని,ఇటీవల డ్రోన్ సర్వే నిర్వహించగా 43 సెంట్లు మాత్రమే ఉన్నదని, పక్క భూమిలో 5 సెంట్లు భూమి చూపిస్తున్నదని, కొలతలు కొలిపించి పాస్ పుస్తకం ప్రకారం భూమి సరిహద్దులు చూపించాలని కోరారు.భీమవరం మండలం, దిరుసుమర్రు గ్రామానికి చెందిన భోగి శెట్టి వెంకటేశ్వరరావు అర్జీ సమర్పిస్తూ, తనకు రెండు కళ్ళు కనిపించవని, 40 శాతం వికలాంగ ధ్రువీకరణ పత్రం ఉందని వికలాంగు పింఛన్ మంజూరు చేయాలని కోరారు.తణుకు మండలం దువ్వ గ్రామానికి చెందిన ఎస్.సుధారాణి ఇంటి స్థలం ఇప్పించాలని అర్జీ సమర్పించారు.ఈ కార్యక్రమంలో వివిధ శాఖ జిల్లా అధికారులు, వయోవృద్ధుల సంక్షేమం ట్రిబునల్ మెంబర్ మేళం దుర్గాప్రసాద్, తదితరులు పాల్గొన్నారు.

# లేబర్ కోడ్‌లకు వ్యతిరేకంగా ఉద్యమించాలి



**జంగారెడ్డిగూడెం,మేజర్ న్యూస్ :** కార్మిక వర్గాన్ని కట్టు బానిసలు చేస్తున్న లేబర్ కోడ్‌లకు వ్యతిరేకంగా ఉద్యమించాలని ఐ ఎఫ్ టి యు రాష్ట్ర ఉపాధ్యక్షులు కెవి రమణ పిలుపునిచ్చారు 29 కార్మిక చట్టాలను రద్దుచేసి కేంద్ర ప్రభుత్వం తీసుకువచ్చిన నాలుగు లేబర్ కోడ్లకు వ్యతిరేకంగా దేశవ్యాప్తంగా కార్మిక వర్గాన్ని చైతన్యవంతం చేస్తూ ప్రచారం చేయాలని ఇఫ్టూ కేంద్ర కమిటీ ఇచ్చిన పిలుపులో భాగంగా సోమవారం ధర్మన్న స్మారక భవనంలో ఐ ఎఫ్ టి యు ముఖ్య కార్యకర్తల సమావేశం జరిగింది ఈ సమావేశంలో కెవి రమణ మాట్లాడుతూ నాలుగు లేబర్ కోడ్లు దేశ కార్మిక వర్గానికి ఉద్యోగ వర్గాలకు ఉరి తాళ్ల వంటివని వీటికి వ్యతిరేకంగా ఉద్యమించాలని అన్నారు కేంద్ర ప్రభుత్వం వారి ప్రచార మాధ్యమాలు లేబర్ కోడ్‌లు ప్రజలకు అనుకూలమని దుష్ప్రచారం చేస్తున్నాయని ఇది ముమ్మాటికి దేశ ప్రజలకు వ్యతిరేకమైన కోడ్‌లు అని అన్నారు.
ఈ కార్యక్రమంలో డివిజన్ అధ్యక్షులు మంచిలి రాజు మొల్లేటి శ్రీను వెంకటేశ్వరరావు ఎం బాబురావు కే రామలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

## యుటిఎఫ్ రాష్ట్ర కౌన్సిల్ సభ్యునిగా తేరా ప్రసాద్ ఎన్నిక



**ఏలూరు, మేజర్ న్యూస్:** ఆంధ్ర ప్రదేశ్ ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ (యుటిఎఫ్) సీనియర్ నాయకులు, ఎంపీపీ ఎస్, మానూరు ప్రధానోపా ధ్యాయులు తేర ప్రసాద్ రాష్ట్ర కౌన్సిల్ సభ్యులుగా ఎన్నికయ్యారు. ఏలూరు జిల్లా నూతన కౌన్సిల్ సమావేశం దెందులూరు టీటీడీ కళ్యాణ మండపంలో నిర్వహించారు. సాద్ మాస్టారు 1994 ఆగస్టు నెల నుండి నేటి వరకు యుటిఎఫ్‌లో , 28 సంవత్సరాలు మూడు నెలలు, భీమడోలు మండలం ఉపాధ్యాయుడిగా పనిచేస్తూ యుటిఎఫ్ మండల అధ్యక్షు డిగా, ప్రధాన కార్యదర్శిగా, జిల్లా ఆడిట్ కమిటీ మెంబరుగా, ఎన్నో పదవులు అలంకరించి అనేక సామాజిక సేవలో పాల్గొని ఉపాధ్యాయుల సమస్యల కోసం ఎన్నో పోరాటాలు చేసి సేవలందించారు.

రాష్ట్ర కౌన్సిల్ సభ్యులుగా ఎన్నికైన తేర ప్రసాద్‌ని పలువురు అభినందించారు. ఈయనతోపాటు,రవి కుమార్, ముస్తఫ్ అలీ, సిహెచ్ స్వర్ణ రేఖ, పూరేటి శ్రీను, శీతల సత్యనారాయణ,దుర్గ భవాని, సిహెచ్ పిచ్చోడు ఎన్నికయ్యారు.

# పేదలకు ఆర్థిక భరోసా సీఎంఆర్ఎఫ్

**– 38 మందికి రూ.15.50 లక్షలు చెక్కులు అందించిన మంత్రి రామానాయుడు**



**పాలకొల్లు, మేజర్ న్యూస్:** పేద,మధ్యతరగతి వర్గాలకు వైద్య సాయంగా ముఖ్యమంత్రి సహాయ నిధి ఆర్థిక భరోసాను కల్పిస్తుందని రాష్ట్ర జలవనుల శాఖామంత్రి డాక్టర్ నిమ్మల రామానాయుడు అన్నారు. పాలకొల్లులోని కార్యాలయంలో పాలకొల్లు నియోజకవర్గానికి చెందిన 38 మందికి వైద్య సాయంగా ముఖ్యమంత్రి సహాయ నిధి నుంచి 15.50 లక్షల చెక్కులను కూటమి నాయకులతో కలిసి ఆయన అందజేశారు. ఈ సందర్భంగా మంత్రి రామానాయుడు మాట్లాడుతూ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు మానవత్వంతో పేద వర్గాల వైద్య ఖర్చులను భరించాలనే ఉద్దేశంతోనే ముఖ్యమంత్రి సహాయ నిధిని పునరుద్ధరించి పెద్ద ఎత్తున సాయం అందిస్తూ ఆదుకుంటున్నారని తెలిపారు.కూటమి ప్రభుత్వంలో మేలు పొందిన ప్రతి ఒక్కరు మరో 10 మందికి మంచిని చెప్పాలని కోరారు. గత ప్రభుత్వంలో ముఖ్యమంత్రి సహాయ నిధి నుంచి ఏ ఒక్కరికి రూపాయి కూడా సాయం అందలేదన్నారు.

## సేవా కార్యక్రమాలు చేయడం అభినందనీయం : ఎమ్మెల్యే బొలిశెట్టి



**తాడేపల్లిగూడెం,మేజర్ న్యూస్ :** సమాజ సేవా కార్యక్రమాలు నిర్వహించడం అభినందనీయమని అలాంటి స్థానిక 34,35 వారికి తమ అండదండలు అందిస్తానని రాష్ట్ర ప్రభుత్వ విప్ బొలిశెట్టి శ్రీనివాస్ అన్నారు. స్థానిక 34,35 వార్డు లకు చెందిన జనసైనికులు అంగిన హరి కృష్ణ రూపొందించిన అభివృద్ధి క్యాలెండర్ను సోమవారం ఎమ్మెల్యే శ్రీనివాస్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వార్డులో బడి పిల్లల కోసం, వివిధ అభివృద్ధి కార్యక్రమాల కోసం సేవలు అందించిన హరికృష్ణ తదితరులు అభినందనీయులని అన్నారు. గత 18 నెలలుగా బొలిశెట్టి శ్రీనివాస్ చేపట్టిన అభివృద్ధి కార్యక్రమాలను ఈ క్యాలెండర్లో పొందుపరిచారు. ఈ కార్యక్రమంలో దినేష్ యాదవ్, పాలూరి వెంకటేశ్వరరావు, వీర మహిళలు జనసేన నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## సబ్ కలెక్టర్ కార్యాలయంలో ఉచిత వైద్య శిబిరం



**నర్సాపురం,మేజర్ న్యూస్:** స్థానిక సబ్ కలెక్టర్ కార్యాలయంలో సోమవారం ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు. ప్రజా సమస్యల పరిష్కార వేదికకు డివిజన్లోని వివిధ ప్రాంతాల నుండి పెద్ద ఎత్తున దరఖాస్తుదారులు హాజరవుతున్నారు. ఈ నేపథ్యంలో మెడ్ యునైటెడ్ ఆసుపత్రి ఆధ్వర్యంలో ఉచితంగా షుగర్, బీపీ పరీక్షలు నిర్వహించి పలు సూచనలు చేశారు. ఈ కార్యక్రమాన్ని పరిశీలించిన ఆర్డీవో దాసిరాజు బీపీ పరీక్ష చేయించుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ వైద్య పరీక్షలకు సహకరిస్తున్న మెడ్ యునైటెడ్ హాస్పటల్ యాజమాన్యాన్ని అభినందించారు.మెడ్ యునైటెడ్ ప్రతినిధులు కృష్ణ భగవాన్, మహేష్, కిషోర్ తదితరులు పాల్గొన్నారు.

## బస్సును ఢీకొన్న ద్విచక్ర వాహనం - అక్కడికక్కడే యువకుడి మృతి



**దెందులూరు,మేజర్ న్యూస్ :** దెందులూరు మండలం వేగవరం సమీపంలో సోమవారం ఆర్టీసీ బస్సు ద్విచక్ర వాహనాన్ని ఢీకొన్న ఘటనలో గుర్తుతెలియని వ్యక్తి ఘటన స్థలంలోనే దుర్మరణం పాలయ్యాడు. ద్విచక్ర వాహనం వేగానికి వాహనం రోడ్డుపై పడడంతో పెట్రోల్ ట్యాంకు నుండి మంటలు చెలరేగాయి.దీంతో ద్విచక్ర వాహనం మొత్తం దగ్ధమైంది.ఘటన స్థలానికి చేరుకున్న పోలీసులు వివరాలు సేకరిస్తున్నారు. ద్విచక్ర వాహన ఆధారంగా వివరాలు సేకరిస్తున్నారు.

## మహానటి సావిత్రికి ఘన నివాళులు



**వీరవాసరం,మేజర్ న్యూస్ :** యునైటెడ్ కాపు సర్వీస్ క్లబ్ ,వీరవాసరం వనిత క్లబ్ ఆధ్వర్యంలో మహానటి సావిత్రి జయంతి సందర్భంగా వేడుకను నిర్వహించారు.సినీ రంగంలో సావిత్రి ధ్రువతారగా వెలుగొంది,ఎంతో మంది పేద కళాకారులకు చేయూతనిచ్చి, మరింత మంది ఆకలి తీర్చిన దేవతగా పేరొందునారు. చిన్నతనంలోనే నటన చాతుర్యంతో అందరిని ఆశ్చర్యపరిచే విధంగా సినీ రంగంలో ఎదిగారు సావిత్రి జయంతి సందర్భంగా వనిత క్లబ్ సభ్యులు అందరూ కలిసి మహానటిగా పేరుపొందిన సావిత్రిని తలుచుకుని ఆవిడ జయంతిని నిర్వహించారు ఈ కార్యక్రమంలో యునైటెడ్ కాపు అధ్యక్షులు గుండా రామకృష్ణ సెక్రటరీ మొఖామట్ల దుర్గాప్రసాద్ వనిత క్లబ్ అధ్యక్షురాలు డా. బి.లక్ష్మీ కళ్యాణి, సెక్రటరీ కామిశెట్టి విజయలక్ష్మి, ట్రెజరర్ కుంచె వేణు, లంకలపల్లి నళిని,జక్కం శెట్టి ధనలక్ష్మి తదితరులు పాల్గొన్నారు